# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 29, మే 2025 | 16 పేజీలు


## యువత వ్యాపారంతో
# లబ్ధి పొందాలి

డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క





- లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్‌కు పటిష్ఠ కార్యాచరణ అమలు..
- లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాల పై సంపూర్ణ శిక్ష..
- జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ
- రాజీవ్ యువ వికాసం అమలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం

వివరాలు 16లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ఠ కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.














# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలి

**తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ కోరారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్‌లో బుధవారం తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ హాజరై కళాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో కళాకారులు తమ జీవితాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాక ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తమ జీవితాలను త్యాగం చేశామని రాష్ట్ర వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వెనుతిరిగి చూడకుండా ఉద్యమాన్ని తమ ఊపిరిగా బతకామని కెసిఆర్ నాయకత్వంలో తమ బతుకులు మారుతాయి అనుకుంటే ముఖ్యమంత్రి అయిన తర్వాత తమను మర్చిపోయారని, అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఏ ఒక్క రోజు ఉద్యమం చేయని నాయకులకు అనేక రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, ఉద్యమం చేసిన కళాకారులకు ఏలాంటి పదవులు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో ఉద్యమకారులు కాంగ్రెస్ వెంట ఉన్నామని పార్టీ గెలుపు కృషి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమన ఆదుకోవాలని జూన్ రెండున స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని కోరారు. ఏడు సంవత్స రాలగా తెలంగాణ ఉద్యమకారులను ఫోరం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్రంలోని ఉద్యమకారులను ఏకం చేసి ఐక్య తతో ముందుకు సాగుతున్నామని భవిష్య త్తులో కూడా తెలంగాణ ఉద్యమకారుల ఆత్మ గౌరవం, సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పనిచేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభులు చింతకుంట విజయ రమణారావు, రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంత ఉద్యమకారులు అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు రాజీవ్ యువ వికాసంతోపాటు ఇల్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం త్వరగా అమలు చేయాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమకారులు పోటీ చేసి తమ సత్తా చాటుతామని చీమ శ్రీనివాస్ పేర్కొన్నారు. సభకు హాజరైన 300 మంది కళాకారులతో పాటు పలువురు జర్నలిస్టులను, ఉద్యమకారులకు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, గోపగని సారయ్య గౌడ్, నల్ల మనోహర్ రెడ్డి, బొద్దు రామన్న, తూండ్ల రాజన్న, నూనె రాజేశం, జ్యోతి, చంద్రకళ, సురేందర్ రెడ్డి, భాస్కర్, సదాశివ, రాజిరెడ్డి, రాజు, కృష్ణ, సదయ్య, జనగామ స్వామి, కూనారం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ బూతాన్ని తరిమికొట్టాలి

**కేంద్ర పర్యావరణ డైరెక్టర్, శాస్త్రవేత్త కె.తరుణ్ కుమార్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకై ప్లాస్టిక్ బూతాన్ని తరిమికొట్టాలని కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ డైరెక్టర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో బుధవారం ఆయన పర్యటించారు. ముందుగా వకీల్ పల్లి గని ఏజెంట్ కార్యాలయంలో 22 మే నుండి 5 జూన్ వరకు నిర్వహిస్తున్న పర్యావరణ పరిరక్షణ క్యాంపెయిన్‌లో బాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వకీలుపల్లి ఏజెంట్ కార్యాలయం నుండి అధికారులు, ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించి ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉద్యోగులకు జ్యూట్ బ్యాగ్స్ అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయ డం అనే నినాదంతో పర్యావరణాన్ని కాపాడు కోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని, ముఖ్యంగా ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ ను అసలే వాడద్దని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యా వరణాన్ని కాపాడు కోవాలని అన్నారు. అనంతరం వకీల్ పల్లి భూగర్భ గని రెమిడేషన్ ప్లాన్ లో భాగంగా పెంచికలపేట్, సమ్మక్క గద్దెలు, న్యూ పెద్దంపేట్, న్యూ మారేడుపాక, కోల్ కారిడార్ రోడ్డు అల్లూరి చెరువు, చందనాపూర్ తదితర గ్రామాలలో చేపట్టిన సీసీ రోడ్లు, సోలార్ లైట్లు, దోబీ ఘాట్, అల్లూరు చెరువు కట్ట, బస్ షెల్టర్లు, ఇంకుడు గుంటలు, చేతి పంపులు పరిశీలించారు. ఆర్జి 2 ఏరియా వకీలుపల్లి రెమిడేషన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన



పనుల వివరాలను జిఎం బి.వెంకటయ్య ఆయనకు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరా న్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ సైదులు, ఏజెంట్ వకీల్ పల్లి ఏ.నెహ్రూ, కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం అధికారులు సిహెచ్.శ్రీనివాస్, రవి కిరణ్, వకీల్ పల్లి గని మేనేజర్ రవి కిరణ్, ఏరియా పర్యావరణ అధి కారి సురేష్ బాబు, ఏరియా సెక్యూ రిటీ అధికారి షరీఫ్ మొహ మ్మద్, డివైఎస్ఇ సివిల్ వినయ్ సాగర్, ఒసిపి 3 పర్యావరణ అధికారి వేణు కుమార్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్, డివైపిఎం శ్యాం ప్రసాద్ తదితరులున్నారు.

# టిజిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ అవార్డు సన్మానంలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ గురుకుల విద్యాలయ, సాంఘిక సంక్షేమ నివాస విద్యా సంస్థల సంఘం (టిజిఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్) అవార్డు సన్మాన కార్యక్రమం బుధవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో కలిసి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. తెలంగాణ గురుకుల విద్యాలయాలు రాష్ట్ర యువతకు అత్యుత్తమ విద్యావకాశాలు కల్పించడమే కాకుం డా, మానసిక, శారీరక, సాంస్కృతిక అభివృద్ధికి అనేక కార్యక్ర మాలను అమలు చేస్తున్నాయని, టిజిఎస్‌డబ్ల్యూ ఆర్ఇఐఎస్ సంస్థ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేం దుకు చేస్తున్న కృషి అభినంద నీయమని, ఈ అవార్డు కార్యక్రమం విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని అందించిందని అన్నారు.

## మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారదని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రివర్యులు , తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ రాజేశం గౌడ్ కుటుంబ సమేతంగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో సత్కరించి, సాంస్కృతిక సాన్నిహిత్యం ప్రదర్శించారు. శారద నాయకత్వంలో మహిళల హక్కుల పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాల అమలులో మహిళా కమిషన్ చేస్తున్న కృషిని రాజేశం గౌడ్ ప్రశంసించారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం మరింత బలపడాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం నిత్యం పరితపించిన గొప్ప వ్యక్తి మునీర్

**-టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ప్రజల కోసం నిత్యం పరితపించిన గొప్ప వ్యక్తి మునీర్ అని టిబిజికెఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. బుధవారం లోని టిబిజికెఎస్ కార్యాలయంలో మునీర్ సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మునీర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సింగరేణి కార్మికులు, నాయకులు మునీర్‌ను ఆదర్శంగా తీసుకొని సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. నిజాయితీతో సమస్యల పరిష్కారానికి పేదల పక్షాన నిలబడటమే మునీర్‌కు నిజమైన నివాళిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి, ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, రాష్ట్ర నాయకులు పోలాడి శ్రీనివాస్, పింగిలి సంపత్ రెడ్డి, ఆర్జీ 1, 3 ఉపాధ్యక్షులు వడ్డేపల్లి శంకర్, నాగెల్లి సాంబయ్య, ఇస్సంపెల్లి రమేష్, బేతి చంద్రయ్య, కూర తిరుపతి, సురేందర్, రవితేజ వెంకటేష్, దాసరి శ్రీనివాస్, తిరుపతి, ఐ.శ్రీనివాస్, లింగారెడ్డి, రమేష్ తదితరులున్నారు.

## సంసిద్ధత కొరకు అధికారులతో సమన్వయ సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లా సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో వర్షా కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సంసిద్ధత కొరకు జిల్లా అధికారుల సమన్వయ సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ జి.అన్నప్రసన్న కుమారి మాట్లాడుతూ డిపార్ట్మెంట్‌ల వారిగా, వారి వారి విధులను సక్రమంగా నిర్వర్తించి సీజనల్ వ్యాధులను నివారించాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఒ వీర బుచ్చయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇ జి.శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి.శ్రీనివాస్, డాక్టర్ రాజమోళి, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ తదితరులున్నారు.



# రసాయన ఎరువులు తగ్గిద్దాం.. బావి తరాలకు సారవంతమైన నేలను అందిద్దాం

## ఎడిఎ రామారావు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

ప్రభతవార్త కోనరావుపేట:

రైతుల ప్రగతి భూమిపై ఆధారపడినప్పటికీ, భూమి ఆరోగ్యంపై మానవ చర్యల ప్రభావం రోజురోజుకూ పెరిగిపోతుందని రసాయన ఎరువుల వాడకం తగ్గించి బావి తరాలకు సారవంతమైన నేలను అందించాలని లేదంటే రసాయన ఎరువుల అధిక వినియోగం నేల జీవవైవిధ్యాన్ని హరించుతూ, భవిష్యత్ తరాలకు ముప్పుగా మారుతోందని వేములవాడ వ్యవసాయ సహాయ సంచాలకులు రామారావు అన్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఆదర్శ సొసైటీ నందు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారు కోనరావుపేట వ్యవసాయ శాఖతో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర ొమానికి ముఖ్యఅతిథిగా ఏడీఏ హాజరై మాట్లాడుతూ.. రైతులు ఇప్పటికైనా మేలుకుని సేంద్రియ విధానాలను పాటించకపోతే, మన భూమి భవిష్యత్ పంటలకు అనర్థమవుతుంది అని అవగాహన కల్పించారు.



రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి, సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను వాడి అధిక దిగుబడులు పొందాలని సూచిం చారు. అలాగే రాబోవు 10 రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్య క్రమాన్ని రైతులం దరూ వినియోగిం చుకోవాలని కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్తలు ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఉన్న ఆరు అంశాలను రైతులకు వివరించి, ఆరు అంశాలను పాటిస్తామని రైతులందరూ అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియ జేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి సందీప్ మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలుపుతూ, రైతులతో రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా. ఏం. రాజేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి సందీప్, వ్యవసాయ విస్తరణ అధికారులు స్రవంతి, సహజ, పద్మ, , రమేష్, రావేప్ విద్యార్థినులు, ఆదర్శ సొసైటీ చైర్మన్ కిషన్ రెడ్డి, శ్రీరామ సొసైటీ చైర్మన్ రాంప్రసాద్, ఉత్తమ రైతులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ సంబరాలు

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలోని ఇంద్ర చౌక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటం కు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు 200 కోట్ల రూపాయలతో మంజూరు చేసినందుకు రుద్రంగి మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాలాభిషేకం చేసుకొని స్వీట్లు పంపిణీ చేసి పటాకులు పేల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ చిలుకల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధితోపాటు సం క్షేమం, విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వేముల వాడ నియోజకవర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని అన్నారు. కార్పొరేట్ విద్యను పొందలేని నిరుపేద విద్యార్థులు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో విద్యను అభ్యసించడం ద్వారా జాతీయ స్థాయిలో ఉన్నతమైన విద్యను అభ్యసించి భావితరాలకు ఉపయోగపడే విధంగా తయారవుతారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ నియోజకవర్గానికి కావలసిన మౌలిక వసతులతో పాటు విద్య, వైద్యానికి అభివృద్ధికి అన్ని విధా లుగా కృషి చేయడం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య విధేయుడుగా ఉంటూ మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం శుభప రిణామం అన్నారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుం జలపతి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గంగ నరసయ్య, తర్రె మనోహర్, సూర యాదయ్య, గండి నారాయణ, పల్లి గంగాధర్, గంధం మనోజ్, తర్రె లింగం, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# ధాన్యం కొనుగోలు ఆలస్యం

## మందు డబ్బుతో రైతులు రోడ్డుపై బైఠాయించారు

ప్రభాతవార్త కొనరావుపేట:

ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అకాల వర్షాలు తుడిచిపెట్టేస్తున్నా, అధికార యంత్రాంగం స్పందించకపోవడంతో రైతులు బుధవారం రోడ్డెక్కారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోళ్ల లో జాప్యం కారణంగా నిమ్మపల్లి ప్రధాన రహదారి పై రైతులు మందు డబ్బాలతో బైఠాయించి నిరసన తెలిపారు. ఎడతెరిపిలేని వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం మొలకెత్తా యని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో నాణ్యత కోల్పోతున్నదని, ప్రభుత్వం స్పందించి కొనుగోలు చేయకపోతే పూర్తిగా నష్టపోతామని వాపోయారు. క్రిమిసంహారక మందు డబ్బాలు పట్టుకొని రోడ్డుపై బైటాయించి రైతులు దీక్ష చేపట్టారు. తక్షణమే ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు రెండు గంటల పాటు నిరసన సాగగా, విషయం తెలుసుకున్న ఎస్ఐ రాహుల్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. జిల్లా పౌరసరఫరా అధికారితో సంప్రదించి తక్షణమే కొనుగోలు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. విపత్కర వాతావరణం మధ్య రైతుల కష్టం వృథా కాకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో వెంకట్రావు పేట గ్రామ రైతులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఎల్లయ్య

చందుర్తి మే 28 ప్రభాతవార్త:

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో జరుగుతున్న జాప్యంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వర్షాలకు తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జోగాపూర్ అనుబంధ గ్రామమైన గుడిపేటలో తడిసిన వరి ధాన్యాన్ని రైతులతో కలిసి ఎల్లయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి వరి కోసి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ధాన్యం కొనుగోలు పూర్తి కాకపోవడం ప్రభుత్వ నిరక్ష్యాన్లికి నిదర్శనం అని విమర్శించారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి కాకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.. కళ్ళముందే ధాన్యం పాడైపోతుంటే రైతులు కంటతడి పెడుతున్నారని అన్నారు, అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి తడిసిన ప్రతి గింజలు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వంపై రైతులతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అమరబండ శ్రీనివాస్, అమరబండ మల్లేశం, వట్టెంల శంకర్, రాకేష్, ఎండి సమీర్, బోర్గాయ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## అనారోగ్య కారణాలతో గడ్డి మందు తాగి మహిళా ఆత్మహత్య

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ వెల్దుర్తి గ్రామానికి చెందిన బందెల పవిత్ర భర్త పేరు రాజశేఖర్ 31 సంవత్సరాలు వెల్దుర్తి గ్రామానికి చెందిన మహిళా అనారోగ్య కారణాల వలన మానసికంగా బాధపడుతూ 2025 మే 23 రోజున మధ్యాహ్నం సమయంలో తన ఇంటిలో గడ్డి మందు తాగడంతో చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా బుధవారం తెల్లవారుజామున ఉదయం 02:00 గంటల సమయంలో చికిత్స పొందుతూ మరణించింది మృతురాలు భర్త బందెల రాజశేఖర్ ఆర్/ఓ వెల్దుర్తి గ్రామం ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గుండెపోటుతో మాజీ సర్పంచ్ సాంబరావు మృతి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని జీలకుంట గ్రామ మాజీ సర్పంచ్ రౌతు సాంబరావు (శ్యామ్) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు ఒక్కసారిగా కింద పడిపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే సుల్తానాబాద్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినారు రౌతు సాంబరావు (శ్యామ్) మృతి చెందినట్లు గ్రామస్తులకు తెలియడంతో ఒక్కసారిగా ఆందోళన చెందినారు తెల్లవారితే అందరితో కలిసిమెలిసి తిరిగే వాడని గ్రామ సర్పంచ్ గా ఉన్నప్పుడు గ్రామానికి ఎంతో సేవ చేశారని గ్రామస్తులు తెలిపారు.

## గంజాయి పట్టివేత

సారంగాపూర్ ప్రభాత వార్త:

మండలం లో బట్టపల్లి గ్రామం లో బుధవారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా షేక్ రఫిక్ జగిత్యాల మండలం తారక రామ నగర్ కి చెందిన వ్యక్తి అదిలాబాద్ జిల్లా కంబుగూడ గ్రామనికి చెందిత మార్వతి కాకా దగ్గర నుండి 1035 గ్రాముల గంజాయి ని మోటార్ సైకిల్ మీద జగత్యాలకు తిరిగి వస్తుండగా బట్టపెల్లి క్రాస్ రోడ్ దగ్గర షేక్ రఫిక్ ను పట్టుకొని అతని దగ్గర ఉన్న మోటార్ సైకిల్, ఫోన్ ను స్వాదినం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు మండల ఎస్సై దత్తాద్రి తెలిపారు.

## రాజన్న ఆలయం మూసివేతపై తప్పుడు వధంతులు నమ్మవద్దు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ రాజన్న ఆలయం జూన్ 15 నుంచి మూసివేస్తారన్న తప్పుడు వదంతులను నమ్మవద్దని ఆలయ ఈవో వినోద్ రెడ్డి కోరారు. ఆలయం మూసివేస్తారని సోషల్ మీడియాలో ఓ తప్పుడు లేఖ ప్రచారం జరుగుతుందని అన్నారు. ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని అన్నారు. అధికారికంగా ఇప్పటి వరకు ఎలాంటి ఆదేశాలు రాలేదని పేర్కొన్నారు. రాజన్న ఆలయంలో యధావిధిగా భక్తులకు దర్శనాలు కొనసాగుతాయని అన్నారు.

## స్మశాన వాటికలో మరమ్మత్తుల పనులు

సుల్తానాబాద్ ,ప్రభాతవార్త:



మున్సిపల్ పరిధిలోని పూసాల స్మశాన వాటికలో బుధవారం కమిషనర్ మహమ్మద్ నియాజ్ మర మ్మత్తుల పనులు ప్రారంభించారు. స్మశాన వాటికలోని బోర్వెల్ పనిచేయకపోవడంతో దానిని ఆధునికరించి అందు బాటులోకి తీసుకువచ్చారు. దహన సంస్కారాల సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెనువెంటనే కమిషనర్ మరమత్తు పనులు చేయించారు. స్మశాన వాటిక చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో తొలగించి పరిసరాలను పరిశుభ్ర పరిచారు. సానిటరీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# పేదవారి ఆత్మగౌరవనికి ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

**వచ్చే దీపావళి, దసరా మీ స్వంత ఇంట్లో జరుపుకోవాలి**

**నిర్మాణానికి ఇసుక ఉచితంప్రభుత్వ విప్,**

**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

మేడిపల్లి, ప్రభాతవార్త :





పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం మేడిపల్లి మండల కేంద్రంలో పిఎన్ఆర్ గార్డెన్స్ లో రెండో విడత క్రింద 397 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విప్, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశామని తెలిపారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపు నిచ్చారు.ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని వచ్చి మీ తోబుట్టు వలె మీకు చీర సారే పెడతానని ఒక తోబుట్టు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు...4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయంఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని విప్ తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు సిలిండర్,10 లక్షల అరోగ్య శ్రీ,నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామన్నారు. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు.బిజేపి, బిఆర్ఎస్ రెండు ఒకే గూటికి చెందిన పక్షులు అన్నారు.. మొన్నటి రోజున కవిత కేసీఆర్ కు మై డాడి అని లేక రాయడం వల్ల మధ్య సఖ్యత లేకపోవడానికి నిదర్శనం అన్నారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ నియోజకవర్గానికి సుమారు 1000 కొట్లు నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిం దన్నారు..గత పది సంవత్సరాలుగా ఉమ్మడి మేడిపల్లి ప్రజలు ఎంతగానో ఎదురు చేసిన కనీసం అనుమతులు తీసుకురావడంలో విఫలం అయ్యారని కానీ మీ బిడ్డగా గెలిచిన 15 నెల్లలోనే అటవీ శాఖ అనుమతులు తీసుకురావడం జరిగిందన్నారు. కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయని త్వరలోనే పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుం దన్నారు.మేడిపల్లి మండల కేంద్రంలో అనేక ఏండ్ల కల జూనియర్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. జూనియర్ కళాశాల కాపాడుకొనే బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందన్నారు...నిర్మాణాలకు ఇసుక ఉచితం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంల్లో ఎంపీడీఓ పద్మావతి, తహశీల్దార్ వసంత, ఎంపీఓ నీరజ, ప్రభుత్వ అధికారులతో పాటు భీమారం మండల అధ్యకులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపెల్లి అధ్యక్షులుఏనుగు రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైమెన్ మ్యాడం వినోద్,ప్రధాన కార్యదర్శిచేపూరి నాగరాజులతో పాటు మార్గం నర్సారెడ్డి, మాజీ జడ్పీటీసీ కుందారపు జలందర్, మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ బొంగోని రాజగౌడ్, ఇజ్రాయిల్, ముస్కెమ్ జలందర్, మరిపల్లి స్వామి గౌడ్, లింబాద్రి, బక్కూరి నరేష్ రావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

కోరుట్ల, ప్రభాతవార్త :

మొహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కోరుట్ల మైనార్టీ సోదరులు పేర్కొన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పై యూట్యూబర్ చిలుక ప్రవీణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జామితే ఐలే హదీస్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అన్వర్ సిద్దీఖీ మాట్లాడుతూ చిలుక ప్రవీణ్ యూ న్యూస్ అనే యూట్యూబ్ ఛానల్ నడుపుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతూ ఇస్లాం మరియు మొహమ్మద్ ప్రవక్త (సల్లెల్లా హు అలైవ్ స్లాం) పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.ప్రవక్త 14 వివాహాలు చేసుకున్నారని యూట్యూబ్లో తప్పుగా ప్రచారం చేస్తున్నాడని, 90 సంవత్సరాల వయసులో 25 సంవత్సరాల యువతిని వివాహం చేసుకున్నాడని అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఆరోపించారు. దీంతో ముస్లింలు మనోభావాలు దెబ్బతినే లాగా ఉన్నాయని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే లాగా ఉన్నాయిని ఆరోపించారు.దీనిపై ప్రవీణ్ ను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛానల్



లను నియంత్రించాలన్నారు. ఈ కార్యక్రమంలో జామితే ఐలే హదీస్ పట్టణ కమీటి సభ్యులు ఫారుక్, అలీం, మీర్జా బాబా, షకీల్, ఇర్ఫాన్, బాషు బాయ్, యూసుఫ్, న్యాయవాదులు మాజార్,ఫసీ ఉద్దిన్, మహమ్మద్ వకీల్,భారీ తదితరులు పాల్గొన్నారు.

# బాలిక సాధకారతకు ఎన్టీపీసీ కృషి

**సంయుక్త మహిళా సమితి సీనియర్ సభ్యురాలు**

**సునీత జై కుమార్ శ్రీనివాసస్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

బాలిక సాధకారతకు ఎన్టీపీసీ కృషి చేస్తుందని సంయుక్త మహిళా సమితి సీనియర్ సభ్యురాలు సునీత జైజె కుమార్ శ్రీనివాసన్, దక్షి ణ్ దీపాంజలి మహిళా సమితి అధ్యక్షురాలు రంజనా దువా అన్నారు. ఎన్టీపీసీ రామగుండం, తెలంగాణ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ పంక్షన్ హాల్లో చేపట్టిన బాలిక సాధికారత మిషన్ వర్క్షాప్ 2025 కార్యక్రమానికి బుధవారం వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎన్టీపీసీ విద్యుత్ ఉత్పత్తితోపాటు ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అనన్నారు. బాలికల సాధికారత, వారి అభ్యున్నతికి ఎన్టీపీసీ ప్రయత్నిస్తుందని తెలిపారు. బాలికలు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయని అన్నారు. సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకొని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చేపట్టిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# కోరుట్ల వార్త



## నందమూరి తారక రామారావుకు భారతరత్న బిరుదుని వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



నందమూరి తారక రామారావు భారతరత్న బిరుదుని వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని టిడిపి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ముందుగా తెలుగుదేశం జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారావు గారు ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని, కేవలం పార్టీ స్థాపించి 9 నెలల వ్యవధిలోనే అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన మహానుభావుడన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కటకం మహదేవ్, ఎండి రఫీ దిన్, బాలే మారుతి, ఏనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయకుమార్, అంజయ్య, ఎండి ఆసిఫ్, సుల్తాన్, మచ్చ లక్ష్మీ మపతి, తెడ్డు రాజం, రాజ గంగారాం ,రమేష్, తెలుగు మహిళలు కే దివ్య, జ్యోతి ,పద్మ, మాలశ్రీ, శాంత, అంజలి ,విజయ, కళ్యాణి, సోని ,రాణి , పద్మ , రాజమణి, చంద్రకళ , లీల ,రాధ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల తహశీల్దార్‌గా కృష్ణ చైతన్య బాధ్యతలు స్వీకరణ

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల తహసీల్దార్‌గా కృష్ణ చైతన్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణ చైతన్య గతంలో ధర్మపురి తహశీల్దార్ గా పనిచేయగా కోరుట్లకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ ను డిప్యూటీ తహశీల్దార్ మహమ్మద్ ఫారూఖీ, ఆర్.ఐ రాజేందర్ రావు, రెవెన్యూ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## కేశనపల్లిలో ఉచిత హెల్త్ క్యాంప్

ముత్తారం, ప్రభాతవార్త:



కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంప్‌ను బుధవారం నిర్వహించారు. ముత్తారం మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 500 మందికి పైగా గ్రామస్తులకు వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, గ్రామ యూత్ అధ్యక్షులు నవీన్, సన్ రైస్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రక్షిత, క్యాంప్ మెనేజర్ రాజేందర్, కో ఆర్డినేటర్ సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ తిరుపతి తదితరులున్నారు.

# పశువులను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు

**-రవాణాను అరికట్టేందుకుఅంతర్ జిల్లా చెక్ పోస్ట్ లు ఏర్పాటు**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి నిరంతరగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ చెక్‌పోస్టుల లో 24 గంటలూ నిరంతర నిఘాలో ఉంటాయనీ, పోలీసు శాఖ మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బంది షిఫ్టుల వారీగా సమన్వయంతో పనిచేస్తారని ఎస్పీ గారు వివరించారు. పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని, అనుమతి పత్రాలు లేకుండా ఆవులు, దూడలను రవాణా చేస్తే చట్టప్ రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. పశువులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలనీ, ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా



రవాణాలో పాల్గొనరాదని సూచించారు. ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అనుమానాస్పద రవాణా గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో ద్వేషపూరిత, రెచ్చగొట్టే మరియు అసభ్యకరమైన పోస్టులు పెడితే, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మీడియా మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్టు ఎస్పీ పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులు ఆదేశించారుజగిత్యాల పట్టణం 25, 26వ వార్డులో 40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారుఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా...ప్రతి ఒక్క అధికారి,నాయకులు,ప్రజలు బాధ్యతతో పని చేయాలి..రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జగి త్యాల డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పన కు 34 కోట్ల ను,40 కోట్ల తో పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతు న్నాయి.పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని 14 జోన్లు 126 సర్వే నంబర్ లు మార్చడం జరిగింది చట్ట బద్దంగా అనుమతులు వస్తున్నాయి..పట్టణ పరిశుభ్రత పచ్చదనం పారిశుధ్యం ముఖ్యం,మున్సిపల్ సిబ్బంది కి ప్రజలు సహకరించాలి...ప్రజలు ప్లాస్టిక్ ను తక్కువ వాడడం,తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలి. లే అవుట్ ప్రకారం ప్రజలు నిర్మాణాలు చేపట్టే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరినాగ భూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆరుముల్ల పవన్,షకీల్, చిక్కుల భూమయ్య, డి ఈ నాగేశ్వర్,డి ఈ పబ్లిక్ హెల్త్ వరుణ్, ఏ ఈ శరన్, టిపిఓశ్రీనివాస్,మున్సిపల్ సిబ్బంది, పట్టణ,ఆయా వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్ ఫ్రీ సొసైటీ పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ బోగోజీ.ముఖేష్ కన్నా ఆధ్వర్యంలో డ్రగ్ ఫ్రీ సొసైటీ పేరిట ఏర్పాటు చేసిన పోస్టర్లను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల.జితేందర్ గాంధీభవన్ లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ యువకులకు నిరుద్యోగులకు అండగా ఉంటుందని యువకులు మత్తు పదార్థాలకు,డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఉన్నత చదువులు చదువుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధులై ఉండాలని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేశారని,10 సంవత్సరాలలో టిఆర్ఎస్ పాలనలో యువకుల జీవితాలు ఆగమయ్యాయని కాంగ్రెస్ పాలనలో డీఎస్సీ నిర్వహించామని 58వేలకు పైగా ఉద్యోగాలు నియామక పత్రాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని యువకులు ఉన్నత విద్యను అభ్యసించి పోటీ పరీక్షలకు సన్నద్ధులై ఉండాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో డ్రగ్స్ మీద అవగాహన సదస్సు కార్యక్రమాలు చేపడతామని "డ్రగ్ ఫ్రీ సొసైటీ" పేరిట కార్యక్రమాలు చేపడుతున్న సేవాదళ్ కాంగ్రెస్ కార్యదర్శి ముఖేష్ కన్నాను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు బండి సురేందర్ దయాకర్,రాజేష్, ఫయాజ్,ఫశీ, షమీ, వసంత తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీ ధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ కన్నా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



హైహైదరాబాద్ లో మాజీ మంత్రి జీవనరెడ్డి తో కలిసి తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజీ. ముకేశ్ ఖన్నా. తెలంగాణ ఉద్యమంలో ధర్నా రాస్తా రోకోలో తో పాటు పోలీసులు అరెస్టు చేసిన ఫోటోలను మంత్రి శ్రీధర్ బాబు కు చూపించగా ముకేశ్ కన్నాను మంత్రి అభినందించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నేర్చు కోవాలి

జగిత్యాల డిఎస్పి రఘు చందర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



విద్యార్థులు క్రమశిక్షణతో విద్య నేర్చు కోవాలనీజగిత్యాల డిఎస్పి రఘు చందర్ తెలి పారు. భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు రఘు చందర్ డిఎస్పి జగి త్యాల పోక్సో చట్టం గురించి మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా మీరు విద్యార్థులను చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉంచాలని, మత్తు పదార్థాల బారిన పడకుండా విద్యార్థులను సరైన మార్గదర్శనం చేయాలని, సైబర్ నేరాలు రకాలు గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము సైబర్ నేరాలకు సంబంధించిన విషయాలపై ఉపాధ్యాయులకు లోతైన అవగాహన కల్పించాలని రిసోర్స్ పర్సన్ లైన సి హెచ్ పి శ్రీనివాస్ రావు, చంద్రశేఖర్, రాజ్ కుమార్, జగదీశ్వర్, కృష్ణ సాయి లకు సూచించారు.

# జగిత్యాల వార్త



## ఘనంగా దామోదర్ సావర్కర్ జయంతి వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ వినాయక్ దామోదర్ సావర్కర్ వర్ధంతి బుధవారం జగిత్యాల పట్టణం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు ,చీట్లా గంగాధర , అక్కినపెల్లి కాశీనాథం,సింగం గంగాధర,అనపురం శ్రీధర్ , నారేందుల శ్రీనివాస్, దొండపాటి జనార్ధన్ రెడ్డి, బండి సత్యనారాయణ, గండ్ర ప్రవీణ్ రావు, వడ్ల రాజేందర్, కొత్తకుండ బాలయ్య, బొంధుకురి శ్రీనివాస్, మామిడాల రాములు,మహేష్ ,మాజీ కౌన్సిలర్ బందరి మల్లికార్జున్ ,గొల్లపెల్లి సత్యనారాయణ గౌడ్ ,దొణకాంటీ రాజేశ్వర్ రావు ,వేముల దేవరాజం ,రాపర్తి రవి ,సిరిపురం గంగారం ,సంపత్ రావు,రత్నాకర్, గడసు భుమన్నా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ సెక్రటరీని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ హబ్సిపూర్ సోమన్ పల్లి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా సెంటర్ లోని ధాన్యం కుప్పలు గా ఉండడంతో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయడంలో నిరక్ష్యం వహించిన కల్లెడ పిఏసిఎస్ సెక్రటరీ శేఖర్ ను సస్పెండ్ చేశారు పిఏసిఎస్ లోని మొత్తం సిబ్బందిని మారుస్తూ సస్పెండ్ అయిన వ్యక్తి స్థానంలో జగిత్యాల సింగిల్ విండో సెక్రెటరీ సిబ్బందికి బాధ్యతలు అప్పచెప్పారు కేంద్రంలోని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆదేశించారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోతె గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భగవంత్ తండ్రి ఎల్లయ్య మరణించగా పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వెంట నాయకులు రాజేశ్వర్ రెడ్డి వెంకటేష్ బిక్షపతి గంగ మల్లయ్య తదితరులు ఉన్నారు

## టిఫిన్ సెంటర్ ను సీజ్ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని తాసిల్ చౌరస్తాలో గల శివ సాయి టిఫిన్ సెంటర్ ను ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష బుధవారం సీజ్ చేశారు. గత మూ డు రోజుల నుండి మా టిఫిన్ సెంటర్లో టిఫిన్ చేసిన కొందరు వ్యక్తులకు వాంతులు విరోచనాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. బాధితులు ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో టిఫిన్ సెంటర్ ను తనిఖీ చేసి సీజ్ చేసింది.

# కొండ్రికర్ల గ్రామ ప్రజల కళ నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-వాగుపై వంతెన నిర్మాణానికి రూ.6 కోట్ల,80 లక్షలు నిధుల మంజూరు**

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**

**-సీఎం రేవంత్ రెడ్డి,ఉత్తమ్‌కుమార్ రెడ్డి,సీతక్కతో పాటు నర్సింగరావు,కృష్ణారావుల చిత్రపటాలకు పాలాభిషేకం**



మెట్ పల్లి,ప్రభాతవార్త:

కొండ్రికర్ల గ్రామస్తులు దశబ్దా కాలం నుండి ఎదురుచూస్తున్న కొండ్రికర్ల పెద్ద వాగుపై వంతెన నిర్మాణానికి మహర్ధశ వచ్చిందని, ఎన్నికల సమయంలో తాను గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని,వంతెన నిర్మాణానికి రూ.6కోట్ల.80 లక్షల నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా నిధుల మంజూరు చేయించడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు.మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో పెద్ద వాగుపై వంతెన నిర్మాణ స్థలాన్ని బుధవారం గ్రామస్తులతో కలిసి నర్సింగరావు సందర్శించారు.ఈసందర్భంగా గ్రామస్తులు జువ్వాడి నర్సింగరావు కు తిలకం దిద్ది,ఘన స్వాగతం పలికారు. అనంతరం నర్సింగరావు మాట్లా డుతూ..రాజకీయాల్లో గెలుపుపైన, ఓటమైన ప్రజలకు సేవ చేయడం ,నియోజక వర్గాన్ని అభివృద్ధి చేయడం అనే నినాదంతో ప్రజల సహకారంతో తాను ముందుకు నడుస్తున్నానని పేర్కొన్నారు. అలాగే గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభు త్వం అసెంబ్లీ,స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో తమ అభ్యర్థులను గెలిపిస్తే బ్రిడ్జి నిర్మాణం చేపడతామని బాండ్ పేపర్ రాసిచ్చిన అప్పటి ఎమ్మెల్యే ప్రజలను మభ్య పెడుతూ ఓట్లు దండుకొని గెలిచాక బ్రిడ్జి నిర్మాణం గురించి ఊసే ఎత్త లేకపోయారని విమర్శించారు. వారు కేవలం అధికార దాహం కోసమే బాండ్ పేపర్ రాసి ఇవ్వడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని జువ్వాడి తెలిపారు.గెలుపైన ఓటమైన ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యం అని,ఇట్టి నిధుల మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేశారు.కార్యక్రమంలో భాగంగా వంతెన నిర్మాణ స్థలం వద్ద సీఎం రేవంత్ రెడ్డి,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావుల చిత్రపటానికి గ్రామస్తులు పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,జిల్లా సేవా దళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు పిడుగు తిరుపతి రెడ్డి, నాయకులు జుంబర్తి కాశీం, కిస్టగౌడ్,సురేందర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ శేఖర్ గౌడ్,రాజేశ్వర్‌రెడ్డి, భూమేశ్, దేవానందం,భూమాచారి పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## వంతెన నిర్మాణానికి నిధుల మంజూరు హర్షణీయం

**-రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ట్రెజరరీ శ్రీగద్దె నరహరి**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో పెద్దవాగుపై వంతెన నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షణీయమని రాష్ట్ర కాంగ్రెస్ సేవాదల్ ట్రెజరరీ,నిజామాబాద్ పార్లమెంట్ సేవాదల్ ఇంచార్జి శ్రీగద్దె నరహరి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొండ్రికర్ల గ్రామస్తులకు ఎన్నికల సమయంలో వంతెన నిర్మాణానికి కృషి చేస్తానని జువ్వాడి నర్సింగరావు ఇచ్చిన హామీ అమలు చేయడం పట్ల వారికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే నిధుల మంజూరి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క లకు సేవాదల్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 102 వ జయంతి ఉత్సవాలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు సిర్పూర్ గ్రామంలో ఎన్టీఆర్ 102 వ జయంతోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ రేగుంట అనాధాశ్రమంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు ఎండి సాదుల్లా మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ కోసం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడిన సందర్భాలను గుర్తు చేశారు .అలాగే కిలో బియ్యం పలు సంక్షేమ పథకాలు ఆయన అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర లక్ష్మారెడ్డి, సామర్ల రాజలింగం, ఏనుగు చిన్న రాజిరెడ్డి, జంబుకా హనుమాన్లు, దూదేకుల ఇమామ్, సంపత్తి నడిపి గంగారం, శేఖర్, సాగర్, ఉపేందర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ హుండీ ఆదాయం రూ.1 కోటి 44లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త:




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి 13 రోజుల హుండీ ఆదాయం 1కోటి 44లక్షల 25వేల 31 రూపాయల నగదు, 107.5 మిల్లీ గ్రాముల బంగారం, 7 కిలోల 900 గ్రాముల వెండి సమకూరినట్లు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. ఆలయ ఓపెన్ స్లాబ్‌పై సిసి కెమరాల మధ్య లెక్కించిన హుండీ లెక్కింపులో ఆలయ ఉద్యోగులతోపాటు శివరామకృష్ణ భజన మడలి సభ్యులు పాల్గొన్నారు. హుండీ లెక్కింపును ఈవో వినోద్ రెడ్డి, ఎసి సత్యనారాయణ, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పర్యవేక్షించారు.

## విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలి

**-ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



గత ప్రభుత్వం విద్యా వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యా వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలం లోని వర్షకొండ, తిమ్మాపూర్ గ్రామలలో గత ప్రభుత్వంలో రూ. 40 లక్షలు మంజూరు చేయగా, నిర్మాణం పూర్తి కావడంతో హెల్త్ సెంటర్ లను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మహిళలకు ప్రతి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత పరిక్షలు చేస్తున్నారని ప్రతి మహిళ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే ఆసుపత్రులపై ప్రజలకు నమ్మం ఏర్పడిందని, ప్రజలకు అవసరమైన సుమారుగా 150 పరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాలకు 20 లక్షలు సరిపోనందున అవసరమైన నిధులు ప్రభుత్వం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ వో ప్రమోద్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్వో శ్రీనివాస్ , డా.అంజిత్ రెడ్డి , వైద్యాధికారి మాధవి, బీఆర్ఎస్ నాయకులు జాజాల జగన్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, దొంతుల తుక్కారం, మంగిలిపెల్లి లక్ష్మణ్, మామిడి సురేష్ రెడ్డి, కట్ట ఆంజనేయులు గౌడ్ గోపిడి లక్పతి రెడ్డి, ముక్కెర సతీష్, గోపిడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

**సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్**

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం మండలంలోని రెవెన్యూ అధికారుల అర్జీదారులకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్ ఆరోపించారు. మండలంలోని ప్రజలు, విద్యార్థులు తమ అవసరాల కోసం వివిధ రకాల దృవీకరణ పత్రాలు పొందడం కోసం మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే అధికారులు తొందరగా విచారణ చేయకుండా నిర్లక్ష్యం వల్ల నెలల తరబడి రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అనేక ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

## జాతీయ స్థాయి కరాటే బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించిన డి.ఎస్.పి

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ అధ్వర్యంలో ప్రధాన కార్యాలయము హైదరాబాద్ లో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో మెట్ పల్లి కేంద్రానికి చెందిన ఐదుగురు విద్యార్థులు జి. శ్రేయాన్ కార్తిక్, జి. శ్రికేష్, వి. శ్రీవాస్తవ్, ఎ. కృతిక్, వి. శ్రీనిధి లు ఉత్తీర్ణత పొంది, బ్లాక్ బెల్ట్ లు సాధించిన సందర్భంగా జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ మెట్పల్లి కరాటే శిక్షకులు వంశీ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో మెట్ పల్లి డి.ఎస్.పి రాములు విద్యార్థులకు సాధించినా ప్రశంసా పత్రాలు, పథకాలు అందజేసి, అభినందించి సత్కరించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణను ఇచ్చి బ్లాక్ బెల్ట్ సాధనకు కృషి చేసిన మెట్పల్లి బ్రాంచ్ కరాటే మాస్టర్ వంశీ నాయుడును డి.ఎస్.పి ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. ఆనంతరం జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, విద్యార్థుల తల్లితండ్రులను డి.ఎస్.పి రాములు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్, కరాటే శిక్షకులు వంశీ నాయుడు, విశ్వ తేజా, శివ,సురేందర్, ఆల్రౌండర్ గంగాధర్, అరుణ్ కుమార్, రాజేందర్, నాగభూషణ్, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి కూలిన పాఠశాల భవనం

ప్రభాత వార్త– కొనరావుపేట:



కోనరావుపేట మండలం మంగళపల్లి లో అకాల వర్షానికి పాఠశాల భవనం బుధవారం కూలిపోయింది. పాఠశాల భవనం శిథిలావస్థలో ఉన్న అధికారులు మరమ్మత్తులు చేయకపోవడంతో వర్షానికి కూలిపోయిందని గ్రామస్తులు తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాన్ని తొలగించి నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని గ్రామస్తులు కోరు తున్నారు

# యజమానులపై చర్యలు తీసుకోవాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

సిరిసిల్లలో పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , వార్పిన్ , వైపని కార్మికులకు అదేవిధంగా టెక్స్ టైల్ పార్క్ కార్మికులకు సంబంధించి యజమానులు కూలి పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా లేబర్ అధికారి గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్రానికి సంబంధించి పవర్లూమ్ కార్మికులకు , వార్పిన్ , వైపని కార్మికులకు మరియు టెక్స్టైల్ పార్కు కార్మికులకు కూలి ఒప్పందం ముగిసి సంవత్సరం దాటిందని యజమానులు కూలీ పెంచకపోవడంతో కార్మికులకు సరైన వేతనాలు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల కూలి పెంచాలని పలు దఫాలుగా యజమానులకు విన్నవించినా కూడా కూలీ పెంపు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కార్మికుల కష్టానికి తగిన ప్రతిఫలం ఇవ్వకుండా నష్టం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారుపాలిస్టర్ వస్త్రానికి సంబంధించి కార్మికులకు సంబంధించి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి కూలీ అగ్రిమెంట్ జరుగుతుందని 2022 సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన కూలీ ఒప్పందం 2024 ఏప్రిల్ నెలతో ముగిసిందని కూలీ ఒప్పందం ముగిసి ఇప్పటికీ సంవత్సరం దాటినా కూడా యజమానులు కూలీ పెంచడం లేదని కావున ఇప్పటికైనా లేబర్ అధికారులు యజమానులతో వెంటనే కూలి చర్చలు జరిపించి కూలి పెంచాలని లేకుంటే రానున్న రోజుల్లో అవసరమైతే నిరవధిక సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి సిఐటియు నాయకులు కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# సిరిసిల్ల వార్త



## స్వాతంత్ర సమరయోధునికి నివాళులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలంలోని ముస్కాన్ పేట గ్రామంలో స్వతంత్ర సమరయోధుడు వీర్ సావర్కర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు శిరవేణి అంజి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మండల శాఖ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ సావర్కర్ స్వతంత్ర పోరాటంలో జీవిత ఖైదీ అనుభవించారని గుర్తు చేశారు. అనేక మంది స్వాతంత్ర సమరయోధులను నిర్మాణం చేసిన ఘనత వీర సావర్కర్ ది అన్నారు. నేతాజీ లాంటివారు సావర్కర్ పోరాటం నుండి స్ఫూర్తిని పొందారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, నాయకులు ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి,పినికాసి అనిల్, పోనవేని రాజు,తిప్పారపు భాస్కర్,పున్నం కనకయ్య, సామ వెంకట్ రెడ్డి,సామ చొక్కా రెడ్డి, కీర్తి మల్లేశం, బొంగోని మల్లేశం, ఒరుగంటి నరసయ్య, సిరవేణి నరసయ్య, పాల్గొన్నారు.

## వర్షంలో వరి ధాన్యం పర్యాటనల్లో మార్కెట్ కమిటీ

వీర్నపల్లి ప్రభాత వార్త:

సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో సమయానికి వరి ధాన్యం కొనుగోల్లు జరగక, రైస్ మిల్లుల అలాట్మెంట్లు సంబంధిత అధికారులు చేపట్టక,ధాన్యం రవాణాకు కొనుగోలు కేంద్రాలకు లారీలు ఆలస్యం కావడం కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యానికి తోడు అకాల వర్షం రైతు రాత్రి పగలు అనకుండా అరుగలం కష్టపడి పండించిన పంటకు విలువలేకుండా పోయిందాని ఇదిలా ఉంటే మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ మొత్తం రైతులను అకాల వర్షానికి వదిలేసి టూర్లు వెళ్లడం పట్ల మండల రైతులు ఆవేదన చెందుతున్నారు మార్కెట్ కమిటీ నాయకులకు విహార యాత్రలు టూర్ల మీద ఉన్న ప్రేమ రైతులపై లేదని, కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ మినహా ఏ ఒక్క డైరెక్టర్ కూడా తమ అధీనంలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు వెళ్లి రైతులను పలకరించిన వారు లేరని, మండలంలోని ఏ కొనుగోలు కేంద్రంలో కూడా ధాన్యం పూర్తిగా మిల్లులకు వెళ్లలేదని, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూడా రైతులే అయినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ఏ సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని ఉన్న సమస్యలు చాలా వన్నట్లు మంగళవారం రోజు ఎడతెరిపి లేని వర్షం కురిసి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిందని మండల రైతులు అంటున్నారు



## తూకం వేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రభుత్వం కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో వేల బస్తాలు తూకం వేసి ఉన్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గు చేటు అన్నారు.కల్లాల్లో రైతులు వర్షానికి మొలకెత్తిన ధాన్యాన్ని చూసి కన్నీరు పెడుతున్న కూడా ఎమ్మెల్యేకి రైతులను పరామర్శించే తీరిక లేదా అని అన్నారు.రైతుల రెక్కల కష్టం వర్షార్పణం అవుతున్న కూడా ఎమ్మెల్యే అధికారులతో ఎందుకు సమీక్ష నిర్వహించడం లేదని పేర్కొన్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే చొరవ తీసుకొని తూకం వేసిన ధాన్యం తరలించే ఏర్పాట్లు చేసేలా అధికారులకు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

సిరిసిల్ల బ్యూరో, మే 28, ప్రభాతవార్త

జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించి దాన్యం కొనుగోలు రికార్డు స్థాయిలో కొనసాగుతున్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యాసంగి సీజన్ వడ్ల సేకరణ కోసం మొత్తం 242 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ నెల 28 వరకు జిల్లాలోని 37,223 మంది రైతుల నుంచి రూ.578 కోట్ల విలువైన 2,49,372మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేశామని పేర్కొన్నారు. వీటిలో 2,16,258 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్లైన్ చేశామని, 34,479 మంది రైతుల ఖాతాలో 447 కోట్ల రూపాయలు జమ అయ్యాయని వెల్లడించారు. మిగతా రైతుల బ్యాంకు ఖాతాలో త్వరలో డబ్బులు జమ కానున్నట్లు కలెక్టర్ తెలిపారు. ధాన్యం సేకరణ తుది దశకు వచ్చిందని, జిల్లాలోని 133 కొనుగోలు కేంద్రాలను మూసివేసినట్లు వెల్లడించారు చివరి గింజ వరకు దాన్యం సేకరిస్తామని స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యం సైతం సేకరిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు.గత మూడు రబీ సీజన్ లలో ధాన్యం సేకరణ వివరాలురబీ సీజన్ (2022 2023) 28052023 రోజు వరకు జిల్లాలో 1,64,044 మెట్రిక్ టన్నుల ధాన్యం..రబీ సీజన్ (2023 2024) 28052024 రోజు వరకు!! 2,49,514 మెట్రిక్ టన్నుల ధాన్యం..ఈ రబీ సీజన్ (2024 2025) 28 052025!! ఈ రోజు వరకు 2,49,372 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లుకలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు.



## ప్రోటోకాల్ ఉల్లంఘన మొదట బిఆర్ఎస్ పార్టే చేసింది

వీర్నపల్లి ప్రభాత వార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నియోజకవర్గం లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఎన్నో సందర్భాలలో ప్రోటోకాల్ ఉల్లంఘన చేసిందని వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య సంతోష్ నాయక్ బుధవారం తెలిపారు ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఫోటో ఉల్లంఘన బిఆర్ఎస్ పార్టీ చేసిందని దానికి అనేక ఉదాహరణలు తమ పార్టీ నాయకుల వద్ద ఉన్నాయన్నారు ఎన్నో ప్రభుత్వ వేదికలపై బి ఆర్ ఎస్ పార్టీ హయాంలో జరిగిందన్నారు తప్పు జరిగినప్పుడు ప్రతిపక్ష పార్టీగా సమస్యను ఎత్తిచూపే బాధ్యత మీకుంటుందని అలా కాకుండా ఇంకా మీ ఇష్టా రాజ్యాంగ చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు ముందు క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటో పెట్టి బి ఆర్ ఎస్ నాయకులు ప్రోటోకాల్ ఉల్లంఘన గురించి మాట్లాడాలని అన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పూర్తి సహకారం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పురోగతి తదితర అంశాలపై ఆయా మండల ప్రత్యేక అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్రంలో జిల్లా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో ప్రథమ స్థానంలో నిల్వడంలో కృషి చేసిన అధికారులందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇండ్ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు ఇటుక బట్టీలు, సెంట్రింగ్ దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే పేదల ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆయా గ్రామాల కార్యదర్శులు,వార్డ్ ఆఫీసర్లు ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసి వేయాలని ఆదేశించారు. మోడల్ హౌస్ ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ లను ఇందిరమ్మ లబ్ధిదారులకు చూపించాలని పేర్కొన్నారు.100 ఇండ్లకు రూ. కోటి సాయం లబ్ధిదారుల ఖాతాల్లో జఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్ధిదారులకు అందజేసినట్లు వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్ 1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్ 1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్ 1,2 లో కలిపి 820 ఇండ్లు మంజూరు పత్రాలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్ 1లో 42 ఇవ్వగా, ఫేజ్ ,2లో 763 మంజూరు పత్రాలు పంపిణీ చేయనునట్లు పేర్కొన్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వీటిలో 100 ఇండ్లకు గాను కోటి రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో మొదటి విడత సహాయం జమ అయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. మిగతా ఇండ్ల సహాయం కూడా త్వరలోనే లబ్ధిదారులు బ్యాంక్ ఖాతాల్లో జమకానుందని తెలిపారు. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు, స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని మొదలు పెట్టి, ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా హౌసింగ్ పీడీ శంకర్, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సామాన్య ప్రజలకు ఇసుక అందుబాటులోకి తేవాలి

ఎల్లారెడ్డిపేట మే 28,ప్రభాత వార్త

ఎల్లారెడ్డిపేట మండల సామాన్య ప్రజలు ఇంటి నిర్మాణానికి ఇసుక అందుబాటులోకి తేవాలని స్థానిక తాసిల్దార్ సుజాతను బొప్పాపూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... . ఒక్కో ట్రాక్టర్ యజమాని 2500 నుంచి 3500 వరకు వసూలు చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకటాపూర్, పదిర ,నారాయణపూర్ ఇసుక రీచ్ ను యథావిధిగా ప్రారంభించి సామాన్యులకు ఇసుక వచ్చేటట్లు చూడగలరని ఈ సందర్భంగా తాసిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను తీసుకొని ఎమ్మార్వో కార్యాలయం ముందు పెద్ద సంఖ్యలో ధర్నా నిరసన చేస్తామని హెచ్చరించారు.



## సొసైటీ చైర్మన్లుగా ముద్దసాని ప్రదీప్ రెడ్డి, అనబేరి రాధా కిషన్ రావు బాధ్యతలు స్వీకరణ..

మానకొండూర్, ప్రభాతవార్త :
మానకొండూరు మండలంలోని ఊటూరు,గట్టుదుద్దెనపల్లి సహకార సంఘాలకు కోర్టు ఆదేశాలతో ఎట్టకేలకు (పీఏసీ చైర్మన్లు) అధ్యక్షులుగా ముద్దసాని ప్రదీప్ రెడ్డి, అనభేరి రాధా కిషన్ రావు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు.సహకార సంఘాల పాలకవర్గ సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది ఫిబ్రవరి 14న గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం పదవీకాలం గడువు మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం విధితమే. జిల్లాలోని ఇతర సహకార సంఘాలలో పర్సన్ ఇన్చార్జీలుగా పాత పాలకవర్గ అధ్యక్షులు (పర్సన్ ఇన్చార్జీగా) కొనసాగుతున్నారు.కానీ మండలంలోని గట్టుదుద్దెనపల్లి, ఊటూరు, సొసైటీల పాలకవర్గాలకు మాత్రం పర్సన్ ఇన్చార్జీలుగా పాత పాలకవర్గ అధ్యక్షులుగా కొనసాగేందుకు సహకార ఉన్నతాధికారులు ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయకుండా సహకార అధికారులనే రెండు చోట్ల పర్సన్ ఇన్చార్జీలుగా నియమించారు.దీంతో సహకార సంఘాల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, రాధా కిషన్ రావు ప్రభుత్వం పొడిగించిన గడువు మాకు ఎందుకు వర్తించదని కోర్టును ఆశ్ర యించారు. ప్రభుత్వం పొడగించిన గడువు అందరికి వర్తించాలని కోర్టు ఆదేశించింది.అయినా పాత పాలకవర్గానికి





ఎలాంటి ఉత్తర్వులు సహకార సంఘం అధికారులు అందించ చకపోవడంతో మరో మారు పాతపాలకవర్గ అధ్యక్షులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో మండలంలోని రెండు సహకార సంఘాల అధ్యక్షులను పీఏసీ చైర్మన్లుగా, మిగతా సభ్యులు పీఏసీ కమిటీ సభ్యులుగా కొనసాగేలా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయా సంఘాల అధ్యక్షులు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, రాధా కిషన్ రావు మాట్లాడుతూ.. రైతుల కు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, రైతులకు సేవలు అందించడమే తమ లక్ష్యం అన్నారు.

## ఎస్సై భార్గవ్‌పై.. జాతీయ ఎస్సి కమీషన్‌కు ఫిర్యాదు..

**కేసు నమోదు చేయాలంటూ.**

**. సిపికి నోటీసు..**

**టిపిసిసి రాష్ట్ర ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ ఇంచార్జి తిప్పారపు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని సైదాపూర్ మండల కేంద్రంలో ప్రోఫిషనరీ సబ్ ఎన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న భార్గవ్ దళిత విద్యార్థి బత్తుల మహేందర్‌ను అకారణంగా చితకబాదిన సంఘటన కరీంనగర్ జిల్లాలో ప్రకంపనలు సృష్టించింది. ఈ సంఘటనపై రాష్ట్ర టిపిసిసి ఎస్సి సెల్ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు



సంపత్ రాష్ట్ర, జాతీయ ఎస్సి కమీషన్‌కు సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేయడంతో అందుకు స్పందించిన ఎస్సి కమీషన్ తెలంగాణ అడిషనల్ డిజిపి లాండ్ ఆర్డర్ కరీంనగర్ సిపికి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ నోటీసులు జారీ చేసినట్లు బుధవారం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్ వెల్లడించారు. మహేందర్‌ను ఎస్సై భార్గవ్ అకారణంగా చెవిలోని కర్ణభేరి పగిలిపోయే విధంగా కొట్టిన సంఘటనపై సంపత్ ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యావంతుడైన మహేందర్‌ను డ్రంక్ డ్రైవ్ పేరుతో ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ మాట్లాడుతుంటే ఫోన్ ఎందుకు ఎత్తవని చితకబాదినట్లు సంపత్ తెలిపారు. గత 15రోజుల నుండి హుజురాబాద్‌కు చెందిన రూరల్ సిఐ ఇంటలిజెన్స్ పోలీసులు ఎస్సై భార్గవ్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని టిపిసిసి ఎస్సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి సంపత్ ఆరోపించారు. ఎస్సై భార్గవ్ దళితుడన్న చిన్నచూపుతో అహంకార ధోరణితో మహేందర్‌ను చితకబాదారని ఆయన అన్నారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్‌కు ఇక్కడ పోలీసు అధికారులు తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. భార్గవ్‌పై జరిగిన సంఘటనపై నివేదిక ఇవ్వాలని జాతీయ ఎస్సి కమీషన్ సిపిని కోరడం జరిగిందన్నారు. పిజి చదివిన దళిత విద్యార్థిపై అమానుషంగా దాడి జరగడం దళిత సమాజంపై దాడిగా భావిస్తున్నామని, స్వాతంత్ర్యం వచ్చి ఏళ్ల గడుస్తున్నప్పటికి ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని సంపత్ విలేకరుల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రజల మాన, ప్రాణాలను, ఆస్తులను కాపాడవల్సిన పోలీసులే అమానుష సంఘటనలకు పాల్పడితే సమాజంలో పోలీసులపై నమ్మకం పోతుందన్నారు. ప్రజలకు పోలీసులపై విశ్వాసం ఉండాలంటే మహేందర్‌పై జరిగిన సంఘటనను నిజానిజాలను వెల్లడించి, భార్గవ్‌పై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సంపత్ డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ జీడి రవితేజ, హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు చల్లూరి రాహుల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అయ్యా సారు... డంపింగ్ యార్డ్ ను నిలిపివేయండి..

**వ్యర్థ పదార్థాలతో ప్రజలకు అనారోగ్యం..**

**తాహసిల్దార్ కు వినతి అందజేసిన ముంజంపల్లి ప్రజలు...**

మానకొండూర్, ప్రభాతవార్త :
అయ్యా.. తాహసిల్దార్ సారు... కరీంనగర్ పట్టణానికి చెందిన వ్యర్థ పదార్థాలను ముంజంపల్లి గ్రామ సరిహద్దులో డంపింగ్ చేయడం జరుగుతుందని, వెంటనే డంపింగ్ యార్డ్ ను నిలిపివేయాలని ముంజంపల్లి గ్రామ ప్రజలు మండల తాహసిల్దార్ విజయ్ కుమార్ కు బుధవారం వినతి పత్రం అందజేసి తమకు న్యాయం చేకూర్చాలని వేడుకున్నారు. ముంజంపల్లి గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. కరీంనగర్ పట్టణంలోని కోతి రాంపూర్ లో ఏర్పాటు చేసిన డంపింగ్ నుండి మున్సిపల్ అధికారులు అక్కడి నుండి ముంజంపల్లి గ్రామంలోని జాలగుట్ట ప్రాంతం తమిళనాడు కాలనీ సమీపం, కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారి సమీపం వద్దకు పలు వాహనాలలో తరలించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసే ప్రయత్నం జిల్లా అధికారులు చేస్తున్నారని, కరీంనగర్ పట్టణానికి చెందిన వ్యర్థ పదార్థాలను మున్సిపల్ అధికారులు తరలించడం సరైనది కాదని దీంతో స్థానిక ప్రజలు, పశువులు అనారోగ్యానికి గురవుతామని ఆరోపించారు. డంపింగ్ యార్డ్ ఏర్పటుతో దోమలు, ఈగలు, విషపూరిత కీటకాలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యంతో మృతి చెందడం తప్పదన్నారు. జాలగుట్ట ప్రాంతం నుండి వ్యర్థ పదార్థాల నీటితో చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు, స్థానిక ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ద తమ సమస్యలను మండల, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి డంపింగ్ యార్డ్ ను నిలిపివేయాలని వేడుకుంటున్నారు. ఈ సమావేశంలో ముంజంపల్లి గ్రామ ప్రజలు, తమిళనాడు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలి .

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ..**

కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ ను అక్రమ పశువుల రవాణా నివారణకు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గూడ్స్ వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా పశువుల రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. విధులను నిర్వర్తించేటప్పుడు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్, ప్రొబేషనరీ ఎస్సై మనీషా తో పాటు ఇతర అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.



## ఈ నెల 31న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వర్ణామృత ప్రాసన.. చైర్మన్ గుప్తా..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 31 శనివారం రోజున శ్రీ త్రిదండి శ్రీమన్నారయణ రామనుజ చిన్నజీయర్ స్వామి ఆశీస్సులతో వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో చిన్నారులు 6నెలల నుండి 16 సంవత్సరాల పిల్లలకు ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున ఉచితంగా స్వర్ణామృత ప్రాసన చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ ముక్కా జితేందర్ గుప్తా, ఆలయ ప్రధాన అర్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమంలో చిన్నారులలో హ్యూమినిటి డెవలప్‌మెంట్, జ్ఞాపక శక్తి, మాటలు సరిగ్గా చిన్నారులకు రావడానికి, జీర్ణక్రియను పెంపొందించి, రోగ నిరోధక శక్తిని పెంచడానికి ఈ స్వర్ణామృత ప్రాసన ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇది ప్రతినెల పూర్తిగా ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జమ్మికుంట పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాలలోని చిన్నారుల తల్లిదండ్రులు వినియోగించుకోవాలని చైర్మన్ గుప్తా, పూజరి హరికృష్ణమాచార్యులు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా స్వర్ణామృతప్రాసన పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అంతం రాజిరెడ్డి, శీలం శ్రీనివాస్, పుల్లూరి ప్రభాకర్‌రావు, ముష్కే వీరరాజు, తిరునహరి సురేష్‌బాబు, నాగపూరి విజయ్, రామిని శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. అవసరము ఉన్న తల్లిదండ్రులు ఈ క్రింది సెల్ నెంబర్లకు 99895 09999, 78934 26429 ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు.



## మండల కేంద్రంలో ఘనంగా యోగా దశాబ్ది ఉత్సవాలు

వీణవంక, ప్రభాత వార్త:
11వ అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలు జరుగుతున్న కార్యక్రమాలలో భాగంగా భారతదేశ ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 27 నుండి వచ్చే నెల 21 వరకు (25 రోజుల పాటు) వీణవంక మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ జీపిడి పోతిరెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒకే భూమి ఒకే ఆరోగ్యం కోసం యోగా కార్యక్రమం వీణవంక మండలం కరీంనగర్ జిల్లా ఆయుష్ ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ సారథ్యంలో మెడికల్ ఆఫీసర్ లు డాక్టర్ సంధ్యారాణి, జీపీడి పోతిరెడ్డిపల్లి, డా. వటున, డా. తేజస్విని, డా. జయంతి సూపర్ వైజర్ లు విజయ, శ్రీధర్ శర్మ, ఏఎన్ఎంలు, ఆశా వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. యోగ శిక్షణ కార్యక్రమ నిర్వాహకులు మాట్లాడుతూ.... భారతీయ జీవనశైలిలో అందరికి సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా నిత్య జీవితంలో భాగం కావాలని ప్రఖ్యాత



# ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి,స్వర్గీయ పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా కరీంనగర్ పార్లమెంటు కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మానేరు బ్రిడ్జ్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బుధవారం నివాళులు అర్పించారు.



తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం మాట్లాడుతూ,రామారావు తెలుగు నేలపై ఉదయించిన యుగ పురుషుడు అని అన్నారు.అటు సినీ రంగంలో నవరస నట సార్వభౌమునిగా ఆ బా ల గో పా ల ా న్ని అలరించినాడని,బడుగులకు రాజ్యాధికారం అందించిన రాజనీతిజ్ఞుడుగా,పేద ప్రజలకు 2/ కిలో బియ్యం,సగం ధరకే చేనేత వస్త్రాలు,ఆస్తిలో స్త్రీలకు వాటా,మాండలిక వ్యవస్థ,పటేల్ పట్వారీ వ్యవస్థ నిర్మూలన లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్.టీ.ఆర్ కి దక్కింది అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దామెర సత్యం పార్లమెంటు కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు సందబోయిన రాజేషం,ఐటిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్, పార్లమెంటు మాజీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు బసాలత్ ఖాన్,మాజీ బి.సి సెల్ కార్యదర్శి ఇట్ల మల్లేశం,మాజీ వాణిజ్య సెల్ అధ్యక్షుడు ఎలిమిళ్ల కిషన్,మాజీ టిడిపి సిటీ ఉపాధ్యక్షుడు ఎలుగూరి మారుతి,నాయకులు పర్వీన్ సుల్తానా,ఫహీన్ సుల్తానా లు పాల్గొన్నారు.

# సిఓఈని తరలించవద్దు

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఓఈ నీ తరలించవద్దని, 12 గురుకులాలను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ గేటు ముందు నిరసన బుధవారం తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కాంపెల్లి అరవింద్




,గజ్జల శ్రీకాంత్ మాట్లాడుతూ అలుగునూర్ లోని సిఓఈ నీ తరలించడాన్ని,బైపిసి కోర్సుని ఎత్తివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో గురుకులాల విద్యార్థుల చదువు లకు తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. గురుకులాల సమస్యల పట్టించుకునే వారే కరువయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 12 గురుకులాలను ఎత్తివేయడాన్ని కరీంనగర్ జిల్లా కమిటీ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు.దానిలో భాగంగానే చొప్పదండి గురుకుల కూడా జాబితాలో ఉంది ఇట్లాంటి నిర్ణయాలతో విద్యార్థుల భవిష్యత్తును చిక్కుల్లో పెట్టకూడదని వారు తెలియజేశారు.సి ఓ ఈ విద్యార్థుల సమస్యలు పరిష్కరించి ,బైపిసి కోర్స్ ని ఇక్కడనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్, జిల్లా కమిటీ సభ్యుడు రాకేష్,సన్నీ,నాయకులు వరుణ్, మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్డుకు మరమ్మతులు చెయ్యాలి

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

కరీంనగర్ నుండి చొప్పదండి రోడ్డులో వల్లం పహాడ్ బ్రిడ్జి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఈఈకి వినతి పత్రం బుధవారం సమర్పించారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే ఈ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో శ్రీనివాస్ పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా రహదారి మారిందని, గుంతల పరిస్థితి తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు.

# అవినీతి మచ్చలేని నాయకుడు చొక్కారావు

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

మాజీ పార్లమెంట్ సభ్యుడు, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా బుధవారం,కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని వన్ టౌన్ చౌరస్తాలోని చొక్కారావు విగ్రహం వద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డితో పాటు పలువురు




నాయకులు హాజరై జువ్వాడి చొక్కారావు చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులు అర్పించారు.అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొక్కారావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు కర్ర రాజశేఖర్, ముల్కల ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు హాజరై చొక్కారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ నీతికి, నిజాయితీకి నిలువుటద్దంలా, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మూడుసార్లు ఎంపీగా, నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో పలు కీలక మంత్రి పదవులు చేపట్టి అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన జువ్వాడి చొక్కా రావు, వారి జీవితంలో అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన చేసి రాజకీయాలకు వన్నెతెచ్చిన నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారనీ వివరించారు..వారు చూపిన బాటలో నడవడం,ఆశయాల సాధన కోసం,వారు కన్న కలలను సాకారం చేయడం కోసం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులం అంకితభావంతో పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాలలో నాయకులు సుంకరి గణపతి,వంగల విద్యాసాగర్, ఎలగందుల మల్లేశం,నెల్లి నరేష్, నాగుల సతీష్, వెన్నం రజిత రెడ్డి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పడిశెట్టి భూమయ్య, మహేష్, శ్రీరాముల రమేష్, తోట అంజయ్య, పర్వత మల్లేశం, రావర్ల పద్మ, అనరసు కుమార్, మూల జైపాల్, చింతల కిషన్, కన్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఆర్ కళాశాలలో విద్యార్థినులకు షీ టీం అవగాహన ..

కరీంనగర్ టౌన్,(ప్రభాతవార్త):

ఎస్ఆర్ఆర్ కళాశాలలో బ్యూటీషియన్ కోర్సు విద్యార్థినిలకు షీ టీం ఇన్స్పెక్టర్ శ్రీలత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి ఏ విధంగా షీ టీం భద్రత కల్పిస్తుందని విద్యార్థులకు అవగాహన కల్పించారు.మహిళలపై ఈవ్ టీజింగ్,అరాచకాలు కానీ జరిగినప్పుడు మహిళలపై అఘాత్యాలు చేసినప్పుడు కూడా షీ టీం ను వారు నిర్భయంగా సంప్రదించాలని ఇన్స్పెక్టర్ శ్రీలత తెలిపారు. షీ టీం యొక్క వాట్సాప్ నెంబర్ 8712670759 ను ప్రతి ఒక్క విద్యార్థిని తమ యొక్క చరవాణిలో నిక్షిప్తం చేసుకోవాలని తెలిపారు. ఏదైనా ఆపద సంభవించినప్పుడు ఈ వాట్సాప్ నెంబర్ ని వినియోగించాలని ఏ విధంగానైనా అభద్రత భావం, అసౌకర్యము కలిగినప్పుడు 100 నెంబర్ కు కూడా చరవాణి ద్వారా ఫోన్ చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమము ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట్ల రామకృష్ణ, ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమములో కళాశాల బ్యూటీషియన్ కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ కిరణ్ , బ్యూటిషన్ కోర్స్ ట్రైనర్ లీనా బ్యూటీ ఈ కోర్సు అసిస్టెన్స్ సమత , ఇతర అధ్యాపక




# కరీంనగర్ వార్త

# గ్రామాలల్లో అంతర్జాతీయ ఋతుస్రావ పరిశుభ్రత దినోత్సవం..

మానకొండూర్, (ప్రభాతవార్త) :

మండల పరిధిలోని వెల్ది, లింగాపూర్ గ్రామాలలో అంతర్జాతీయ ఋతుస్రావ దినోత్సవం సందర్భంగా బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో మహిళా గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ది ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు వెంకటేష్ మాట్లాడుతూ..ఋతు స్రావం వచ్చే సమస్యలపై మహిళలకు అవగాహన కల్పించారు. సాధారణంగా 13



నుండి 16 సంవత్సరాల వయసులో కిషర బాలికలలో మెన్సువల్ సైకిల్ ప్రారంభం అవుతుందని, 3 నుండి 5 రోజుల వరకు కొనసాగుతుందన్నారు. ఒక్కసారి ప్రారంభం అయిన తర్వాత ప్రతి 28 నుండి 45 రోజుల కి ఒకసారి పునః ప్రారంభం అవుతుందని 45 నుండి 50 సంవత్సరాల వరకు జరుగుతుందన్నారు. ఈ సమయం లో 15 నుండి 60 మిల్లీ లీటర్ల రక్తం బయటకు వస్తుందన్నారు. అందుకుగాను మహిళలు ఐరన్ ఎక్కువగా ఉండే బెల్లం,ఆకుకూరలు, ఖర్జురమ్, కాల్షియమ్ ఎక్కువగా ఉండే పాలు, పెరుగు, గుడ్లు, అదే విధంగా పండ్లను తీసుకోవాలని తెలిపారు.3 నుండి 4 గంటలకొకసారి పాడ్స్ ని తప్పకుండా మార్చాలని,.ఉపయోగించిన పాడ్స్ ని ప్రత్యేక మైన చెత్త కుండి లో వేయడం గాని లేదా వాటిని కాల్చివేయాలన్నారు.పాడ్స్ కాకుండా వస్త్రాలు వాడే వారు తప్పకుండ కాటన్ వస్త్రాలానే వాడాలని, ఉతికి తప్పనిసరిగా సూర్య రశ్మి తగిలేలా ఆరేసి ఇన్ఫెక్షన్ అవకుండా చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని తెలిపారు.ఋతుక్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకుని, పాఠశాల,కళాశాలకు నిరంభ్యంతరంగా వెళ్ళవచ్చని ఎలాంటి మూఢనమ్మకాలను పెట్టుకోవద్దన్నారు.అతిగా రక్తం వచ్చినా, దుర్వాసన వచ్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేపట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ది పంచాయతి కార్యదర్శి గడ్డం వెంకటరమణ, సుస్మిత, ఏఎన్ఎం సుమతి, కళావతి, అంగన్వాడి టీచర్ పద్మజ, కళావతి, సీఏలు అరుణ, అనిత, పాముల సౌజన్య, ఆశా వర్కర్లు ఎద్ల భాగ్యలక్ష్మి , మేడి భాగ్యలక్ష్మి , పూజ,మమత, మనస్విని, లాస్య, హారిక,హాసిని, భవ్య మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే జైలుకే.. సీ. ఐ. సదన్ కుమార్..

తిమ్మాపూర్, (ప్రభాత వార్త):

రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం సదన్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నుస్తులాపూర్ గ్రామం లోని, అయ్యప్ప, శ్రీరామ,కేశవ ఫర్టిలైజర్ షాపులను సి. ఐ, సదన్ కుమార్, ఎస్ ఐ,వివేక్, ట్రైని ఎస్ స్సై శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీ. ఐ సదన్ కుమార్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రైతులు లైసెన్సు కలిగిన డీలర్ వద్ద



కొనాలని,రసీదు తీసుకొని దాచి పెట్టుకోవాలని అన్నారు.ఎస్ స్సై వివేక్ మాట్లాడుతూ తాజా విత్తనాలు తీసుకోవాలని, రైతులు వ్యవసాయ అధికారి సూచనలు పాటించాలని అన్నారు. వ్యవసాయ అధికారి సురేందర్ మాట్లాడుతూ ఎప్పటికి అప్పుడు బిల్లు బుక్కులు, రిజిస్టర్స్ అప్డేట్ చేసుకోవాలని, ఎవరైనా గ్రామాల్లో తిరుగుతూ విడిగా, ప్రత్తి, ఇతర విత్తనాలు అమ్మితే మా దృష్టికి తీసుకరావాలన్నారు

# హుజూరాబాద్ వార్త



# రెవెన్యూ అధికారులకు సవాల్‌గా మారిన.. బీరన్న గుడి రహదారి స్థల వివాదం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో నాటి రజకార్ల కాలం నుండి నిన్నటి దొరలు, భూస్వాముల వరకు గ్రామాలలో గ్రామ దేవతలు, కులదేవతల ఆలయాల నిర్మాణాలకు భూములు ఇచ్చిన గ్రామాలు కొకొల్లలు. అలాంటిది నిన్న, మొన్నటి వరకు గ్రామపంచాయితీగా ఉన్న ఇప్పల్ నర్సింగాపూర్ గ్రామం ఐదు సంవత్సరాల క్రితం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీలో ఆ గ్రామం విలీనం కావడంతో, ఆ చుట్టుపక్కల భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. హుజురాబాద్ మున్సిపాలిటీలో 8, 10, 11 వార్డులలో విస్తరించి ఉన్న ఇప్పల్ నర్సింగాపూర్ గ్రామంలో గత వంద సంవత్సరాలుగా గొల్ల కురుమలు బీరన్న ఆలయాన్ని నిర్మించుకుని పూజలు అందిస్తున్నారు. 1970లో చిన్నగా ఉన్న గుడిని గొల్ల కురుమలు చందాలు వేసుకుని ఓ మాదిరిగా నిర్మించుకున్నారు. గ్రామ ప్రధాన రహదార్ల నుండి గుడి వద్దకు వెళ్లడానికి 9ఫీట్ల రహదారి ఉంది. ఆ దారిని కొన్ని సంవత్సరాల క్రితం ఆ గ్రామానికి చెందిన ఓ ప్రజాప్రతినిధిని ఎంపిటిసిగా గొల్ల కురుమలు అంతా సపోర్టు చేసి ఎన్నుకున్నారు. 2009లో ఇచ్చిన ఆ దారి ఇప్పుడు 9ఫీట్లు కాదని, కేవలం 4ఫీట్లేనంటూ నాడు భూమి స్థలదాతగా ఇచ్చిన ఆ ప్రజాప్రతినిధి రహదారిని జెసిబి సహాకారంతో తొలగించడాన్ని గొల్ల కురుమలు అడ్డుకున్నారు. ఇంతటితో ఆగని ఆ ప్రజాప్రతినిధి హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో బీరన్న ఆలయ అధ్యక్షుడు గోవిందుల రవి, ప్రదాన కార్యదర్శి కొలుపుల పోశాలు, గోవిందుల భాస్కర్, కొలుపుల చంద్రయ్యలపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, దానిని పరిశీలించిన హుజురాబాద్ పోలీసులు ఏమిచేయాలో పాలుపోక, ఆ రహదారి సమస్యను హుజురాబాద్ తహసిల్దార్ కనుకయ్యకు సమస్యను బదలాయించారు. దీనితో ఇప్పల్‌నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గొల్ల, కురుమలు, పలువురు గ్రామస్తులు నాడు భూదానం చేసిన ఆ ప్రజాప్రతినిధి హుజురాబాద్ తహసిల్దార్ కార్యాలయానికి బారులు తీరడంతో రెవెన్యూ శాఖకు బీరన్న గుడి సమస్య సవాల్ మారింది. గతంలో పూర్వం ఆ భూమిలో ప్రభుత్వ పరంపోగు భూమి

ఉన్నదని, అది గ్రామకంఠం కిందనే వస్తదని, గ్రామంలోని పెద్ద మనుషులు పలుమార్లు చెప్పారని గొల్ల, కురుమలు చెబుతున్నారు. నాడు తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపిటిసిగా ఆ భూదాతను గెలిపించినందుకు గ్రామంలోని గొల్లకురుమలు, ఇతర సబ్బండ వర్గాల విజ్ఞప్తి మేరకు మరో 5ఫీట్ల రహదారి ఇచ్చిన భూదాత. ఈరోజు ఆ రహదారిని చెరిపించి, తన భూమిలో కలుపుకోవడాన్ని నిరసిస్తూ, గొల్లకురుమలు బీరన్న గుడి వద్ద టెంట్ వేసి నిరసనకు దిగారు. భూ యజమాని కొంత మంది కుల పెద్దలు, హుజురాబాద్ తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని ఎమ్మార్వో కనకయ్యతో సమరస్యపు చర్చలు జరిపారు. ఒకనాడు కంచంలో అన్నంపెట్టి, అదే అన్నాన్ని గుంజుకుంటామంటే.. అది సమాజం ఒప్పుకోదని, ఒక సామాజిక వర్గానికి పెద్ద మనస్సుతో ఇచ్చిన ప్రజాప్రతినిధి ఎప్పటి మాదిరిగానే బీరన్న దేవాలయానికి పోవడానికి దారిని కొనసాగించాలని రెవెన్యూ అధికారులు ప్రభాతవార్తకు తెలిపారు. చాలా రోజులుగా జరుగుతున్న ఈ బీరన్న గుడి రహదారి సమస్యపై ఇటు బిఆర్ఎస్ శాసనసభ్యులు గానీ, అటు కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ సమస్యపై దృష్టి సారించలేకపోవడంపై గ్రామంలో ప్రజలు గుసగుసలాడుతున్నారు. భూమి పట్టాదారు గ్రామానికి చెందిన గొల్ల కురుమలు అంత బిజెపి పార్టీవారే కావడంతో, ఈ రహదారి సమస్యపై మాజీ మంత్రి, ప్రస్తుత బిజెపి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తక్షణమే జోక్యం చేసుకుని, ఇరువర్గాలకు నచ్చజెప్పి బీరన్న గుడి రహదారి సమస్యను పరిష్కరించాలని ఇప్పల్ నర్సింగాపూర్ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.





## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ నేత ప్రణవ్..

### ఆంజనేయస్వామి భక్తుల్లో హర్షం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఈ నేత మాట తప్పడు.. మడమ తిప్పడు.. మాట ఇచ్చాడంటే.. ఆ పని జరిగితీరినట్లే.. తాతకు తగ్గ మనమడుగా.. గ్రామాలలో సింగాపూర్ రాజేశ్వర్‌రావును గుర్తు తెస్తున్న నేత ప్రణవ్. ఇక్కడ అక్షరాల అదే జరిగింది. వారం రోజుల క్రితం జమ్మికుంట మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లిన ప్రణవ్ స్వామి వారి పూజల అనంతరం ఆలయంలో మంచినీటికి ఇబ్బంది ఏర్పడ్డదని బోరు మోటర్ పాడైపోయిందని భక్తులు చెప్పడంతో వారం రోజుల్లో కొత్త బోర్ మోటర్ తీసుకువచ్చి బిగిస్తానని మాట ఇచ్చిన ప్రణవ్ విలువైన సమ్మర్ సెబుల్ మోటార్‌ను కొనుగోలు చేసి, ఆలయానికి పంపించి బిగించేసారు. జగ్గయ్యపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల ఆంజనేయస్వామి భక్తులు ప్రణవ్ పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజల నుండి అనేక గ్రామాల నుండి వివిధ రకాల సమస్యలపై కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కావడంతో అనేక విజ్ఞప్తులు వస్తుంటాయి. అది ప్రజల



అవసరాలను గుర్తించి, దాని ప్రాముఖ్యతను గుర్తించి, అది ప్రభుత్వపరంగా జరిగేపనా..? లేదా ఆర్థికంగా సహకరిస్తే ప్రజలకు మేలు జరుగుతుందో..? అనే అంశాలను పరిగణలోకి తీసుకుని అప్పటికప్పుడు ప్రజలకు హామీలు ఇస్తుంటాడు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ పనిని త్వరతగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తాడు. ఇలాంటి అత్యవసర పనులను నియోజకవర్గంలో గడిచిన సంవత్సరనర కాలంలో ఆయన చేసిన సామాజిక కార్యక్రమాలు కొకొల్లలు అని ప్రజలు బాహటంగా చెప్పుకుంటున్నారు. ఈ రోజు మోటర్ బిగించి నీళ్లు పోయించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయినేని రాజేశ్వర్‌రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాపురావు, ఆలయ కమిటీ చైర్మన్ దుగ్గినాల రవీందర్, ప్రభాకర్‌రావు, తూముల తిరుపతి రావు, పొనగంటి రాజేశ్వర్‌రావు, రవీందర్‌రావు, రాజేశ్వర్‌రావులతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను అన్ని అర్హతలు ఉన్న మాకు కేటాయించాలి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్లను అన్ని అర్హులు ఉన్న మాకు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మహిళలు, గ్రామస్థులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. గ్రామంలో ఎంతో మంది అర్హులైన నిరుపేదలు ఉండగా ఇందిరమ్మ కమిటి సభ్యులు వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించలేదని వారు ఆరోపించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను ఎందుకు కేటాయించలేదని పంచాయతి కార్యదర్శిని అడగగా లబ్ధిదారుల ఎంపికలో తన ప్రమేయం లేదని ఇందిరమ్మ కమిటి సూచించిన వారిని ఎంపిక చేయడం జరిగిందని తెలపడంతో ఆగ్రహించిన మహిళలు, స్థానికులు తమకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న జమ్మికుంట ఎస్ఐ శేఖర్ రెడ్డి, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు.

**-- అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాం...**

**-- ఇందిరమ్మ కమిటి సభ్యులు...**

పారదర్శకంగా నూటికి నూరు శాతం అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించామని మడిపల్లి ఇందిరమ్మ కమిటి సభ్యులు ఎగ్గేటి సదానందం, మ్యాకమల్ల అశోక్, చెన్నవేన రమేష్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో ఎలాంటి అవకతవకలు జరగలేదని, ఆందోళన చేసిన వారిలో ఇదివరకే ప్రభుత్వపరంగా లబ్ధి పొందిన వారు, ట్రాక్టర్లు, కార్లు, భూములు, ఇండ్లు ఉన్నవారు ఉన్నారని తెలిపారు.

## జూన్ 7న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

### -- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జూన్ 7న జరిగే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ పిలుపునిచ్చారు. జమ్మికుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో




మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు లాభావేటలో అక్రమ అడ్మిషన్లు చేస్తూ నియంత్రణ లేని ఫీజుల భారాన్ని విద్యార్థుల తల్లిదండ్రులపై మోపుతూ బహిరంగంగా మోసాలకు పాల్పడుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జమ్మికుంట మండలం నూతన పిడిఎస్‌యు కమిటి వేశారు. జమ్మికుంట పిడిఎస్‌యు మండల అధ్యక్షుడిగా తాళ్లపెల్లి అంజి, మండల ప్రధాన కార్యదర్శిగా తమ్మ అరవింద్, ఉపాధ్యక్షుడిగా అంబాల ప్రసన్న కుమార్, మానంపల్లి అభిషేక్, సహాయ కార్యదర్శులుగా పెళ్లబోయిన చందు, తాళ్లపల్లి అభినయ్, కోశాధికారిగా సింగిరెడ్డి సహచన్ రెడ్డి, కమిటి సభ్యులుగా బండారి రిషిక్, రావుల విగ్నేష్, గాడే అరుణ్, నందకిషోర్ 11 మందితో నిర్మాణ కమిటీని ఎన్నుకున్నారు.

## గుండెపోటుతో మహిళా మృతి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన యేబూషి సుజాత(44) బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల గ్రామస్తులు, బంధువుల రోదనలు



మిన్నంటాయి. మృతురాలికి భర్త రాజయ్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. అంతిమయాత్రలో జమ్మికుంట సింగిల్ విండో అధ్యక్షుడు పొనగంటి సంపత్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు పొనగంటి రాము, పొనగంటి సారంగం, బిజెపి నేతలు ఉడుగుల మహేందర్, పొనగంటి రవికుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురు సదయ్య తదితరులు ఉన్నారు.



# మావోయిస్టుల మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించకపోవడం రాజ్యాంగవిరుద్ధం

**బూటకపు ఎన్‌కౌంటర్‌లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలి**
**పౌరహక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకమిటీ డిమాండ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నారాయణపూర్‌లో జరిపిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ, ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మావోయిస్టుల మృతదేహాలను కుటుంబ సభ్యులకు ఇవ్వకపోవడంపై నిరసన తెలుపుతూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 21 నా నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టులు మృతదేహాల అప్పగింతపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వం అక్కడి పోలీస్ వర్గాలు కుటుంబ సభ్యులకు మావోయిస్టు మృతదేహాలను ఇవ్వకుండా నాలుగు రోజులుగా ఇబ్బందులకు గురిచేస్తూ చివరకు పోలీసులే దహన సంస్కారాలు నిర్వహించడం చట్ట విరుద్ధమని అన్నారు. ఆర్టికల్ 19 భావ ప్రకటన స్వేచ్ఛ, ఆర్టికల్ 21ప్రకారం మృత దేహాలకు కూడా మానవ హక్కులు ఉంటాయని, వాటిని పాటించకుండా కుటుంబ సభ్యులకు మృత దేహాలను అప్పగించకుండా వేధింపులకు గురి చేశారని ఆరోపించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవ రావు, ఇతర సహచర సభ్యుల బూటకపు ఎన్ కౌంటర్‌పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని, ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని, మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం శాంతిచర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్రసహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, ఉమ్మడికరీంనగర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొంకురి లక్ష్మణ్, బొడ్డుపల్లి రవి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుమ్మడి కొమురయ్య, పులిపాక రవీందర్, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్వాడీ సుదర్శన్, కెవిపిఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కల్లేపల్లి అశోక్, మోదుంపల్లి శ్రవణ్, ఉద్యమ కారుల టిజెఎసి రాష్ట్ర నాయకులు ఆంజనేయ శర్మ, సుచరిత, పర్వతాలు, సత్యనారాయణ, గాండ్ల మల్లేశం, సుధాకర్, జగన్, సంతోషిని, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలి

**సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించాలని సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ అధికారులకు సూచించారు. సింగరేణి ఆర్జీ 1 ఏరియా ఆధ్వర్యంలో గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులతో జిఎం బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అన్ని గనులు, డిపార్ట్‌మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఈ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల రుచికరమైన స్టాళ్ళను ఏర్పాటు చేస్తున్నామని, సాయంత్రం 5.30 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభంకానున్నదని, ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిధులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పట్టణ ప్రాంత పురజనులందరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఎక్కడ కుడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటూజిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ఎజిఎం ఎక్స్ ఫ్లోరేషన్ శివనారాయణ, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, రమేష్, ఎన్విరాన్ మెంట్ ఆంజనేయ ప్రసాద్, డిజిఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, డిజిఎం సివిల్ వరప్రసాద్, ధనలక్ష్మి బాయి, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఐటి మేనేజర్ రాజేష్, మేనేజర్లు డినిల్ కుమార్, రమేష్ కుమార్, సీనియర్ పిఒ శ్రావణ్ కుమార్, హనుమంత రావు తదితరులున్నారు.

## ఎన్టీఆర్ ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

తెలుగుఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానీయుడు టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని టిడిపి నాయకులు అన్నారు. గోదావరిఖని గాంధీ నగర్‌లోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో రాజకీయాల్లోకి ప్రవేశించి ఎన్టీఆర్ టిడిపి పార్టీని స్థాపించారని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు టికెట్లు ఇచ్చి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని అన్నారు. ప్రజలకు పాలన మరింత దగ్గరగా ఉండాలని మండలి వ్యవస్థీకరణ తీసుకొచ్చి ప్రజల వద్దకే పరిపాలన అని చెప్పి రెండు రూపాయల కిలో బియ్యం, కూడు గుడ్డ నీడ జనతా వస్త్రాలు పేదవారికి అందించినటువంటి ఘనత ఎన్టీఆర్‌దేనని అన్నారు. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సల్ల రవీందర్, గుండబోయిన ఓదెలు, పెగడపల్లి రాజనర్సు, చిటికెల రాజలింగు, కామెరా రాజబాబు, సుందిళ్ళ స్వామి, వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధన, సమస్యల పరిష్కారంకై ఎఐటియుసి నిరంతరం కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం, హక్కుల సాధన, సమస్యల పరిష్కారంకై ఎఐటియుసి నిరంతరం కృషి చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శులు ముస్కె సమ్మయ్య, వైవి.రావు అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఏరియాలోని ఎఎల్‌పి గనిలో ఫిట్ సెక్రటరీ గంగాధర్ అధ్యక్షతన బుధవారం గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో 7వ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎఐటియుసి గెలిచిన తరువాత కార్మికుల అనేక సమస్యల్ని పరిష్కరించడం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఎఐటియుసి కార్మికులకు చేస్తున్న సేవలను గుర్తించి ఎఎల్‌పికి చెందిన వివిధ యూనియన్‌ల నాయకులు, కార్యకర్తలు ఎఐటియుసి లో చేరారని ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ఎఐటియుసి నాయకులు జూపాక రాంచందర్, ఎంఆర్‌సి రెడ్డి, నర్సింగ రావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారం అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని బాపూజీ నగర్‌కు చెందిన గర్భిణులకు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ లయన్ డాక్టర్ సురభి శ్రీధర్ తన జన్మదినం సందర్భంగా అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పౌష్టికాహారంను అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారి సహస్ర, అమ్మ పరివార్ సంస్థ నిర్వాహకులు మంద నాగరాజు, కరణ్, అంగన్‌వాడీ టీచర్ రమా తదితరులు పాల్గొన్నారు

## మందకృష్ణను సన్మానించిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయానికి బుధవారం పద్మ శ్రీ అవార్డు గ్రహిత ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను వచ్చిన జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ సన్మానించారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శాలువా కప్పి సన్మానించి, అభినందనలు తెలిపారు. అవార్డుకు సహకరించిన భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోడీకి ఈ సందర్భంగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ కృతజ్ఞతలు తెలిపారు

# పెద్దపల్లి వార్త

## ఉచిత వొల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ

**సింగరేణి ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని నిరుద్యోగ యువకులకు ఉచిత ఒల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇస్తున్నట్లు జిఎం బి.వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి పాసై, ఎంవిటిసి మోడల్ 2 సర్టిఫికట్, హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి మూడేళ్ల అనుభవం ఉన్న పరిసర, ప్రభావిత గ్రామాల నిరుద్యోగ యువకులకు ఉచిత వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణకు టిటిసి, ఆర్జీ 1 ఏరియాలో 12 రోజుల పాటు థియరీ, ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 31 లోపు ఆర్జీ 2 ఏరియా ఎంవిటిసి కార్యాలయంలో స్వయంగా హాజరై దరఖాస్తుల అందజేయాలని, నిరుద్యోగ యువకులు ఈ శిక్షణను అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ శిక్షణ జూన్ 02, 2025 నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీవి చిల్లర రాజకీయాలు

**కెటిఆర్ సేన రామగుండం సోషల్ మీడియా ఇన్‌ఛార్జి షఫీ ఖాన్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌పార్టీ చిల్లర రాజకీయాలు చేస్తుందని కెటిఆర్ సేన రామగుండం సోషల్ మీడియా ఇన్‌ఛార్జి షఫీఖాన్ ఒక ప్రకటనలో విమర్శించారు. సిరిసిల్లలో జరిగిన ఉధంతంపై తీవ్రంగా స్పందించారు. కెటిఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడికి ప్రయత్నించారని ఘటనను ఆయన ఖండిరచారు. ఇది కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాల నీచ రూపమని, పాలనలో విఫలమై ప్రజల్లో వస్తున్న అసంతృప్తిని దాచేందుకు, దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ ఇలా కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. ఇటీవల నేషనల్ హెరాల్డ్ కేసు, మిస్ వరల్డ్ అవమాన ఘటనలు కాంగ్రెస్ పార్టీని తీవ్ర పరువు నష్టం పాలయ్యేలా చేశాయని గుర్తు చేస్తూ, ఇవన్నీ కప్పిపుచ్చడానికే సిరిసిల్ల ఘటన వంటి దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజా రంగంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నిరంతరం పోరాటం చేస్తామని అన్నారు.

## సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులబ్ కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వెంకన్న డిమాండ్ చేశారు. సింగరేణిలో సుమారు 200 మంది సులభ కార్మికులు ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్నారని, వీరికి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి ఆర్జీ 1 డిజిఎం పర్సనల్ కిరణ్ బాబుకు బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సులబ్ కాంప్లెక్స్‌లను సింగరేణి యాజమాన్యం నిర్వహిస్తుందని, ఒక్కొక్క సులబ్ కాంప్లెక్స్‌కు నెలకు సుమారుగా 25 వేల రూపాయలు సులబ్ ఇంటర్నేషనల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఏజెన్సీకి సింగరేణి యాజమాన్యం చెల్లిస్తుందని, ప్రతి కాంప్లెక్స్‌కు ఒక కాంట్రాక్టు కార్మికుడు 30 రోజులపాటు పనిచేస్తున్నాడని, కానీ ఈ కార్మికులకు ఎలాంటి భద్రత లేదని, ప్రస్తుతం సింగరేణి యాజమాన్యం ఇతర కాంట్రాక్టు కార్మికులకు అమలు చేస్తున్నట్టు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ద్వారా సులబ్ కాంప్లెక్స్‌లో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు కూడా ఎక్స్‌గ్రేషియా సౌకర్యం కల్పించాలని, పెండిరగ్‌లో ఉన్న ఏరియర్స్‌ని తక్షణమే చెల్లించాలని, ఈఎస్‌ఐ, పిఎఫ్ అమలు చేయాలని. ఇతర కాంట్రాక్టు కార్మికులకు చెల్లించినట్లుగా 8.23శాతం బోనస్ అమలు చేయాలని, పని భద్రత కల్పించాలని, చాలా సులబ్ కాంప్లెక్స్ అసౌకర్యంగా ఉన్నాయని, వెంటనే వాటిని రిపేర్ చేయించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఈ.నరేష్, బి.అశోక్, ఐ.రాజేశం, పులిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే

గంగాధర,ప్రభాతవార్త:

గంగాధర మండలం తాడిజెర్రి గ్రామంలో అ ఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్,హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఆహ్వానం పలి కారు.స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సుంకె రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాలకి ఆహ్వానం పలికిన గొల్ల కురుమ ఆలయ కమిటీ సోదరులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పూర్వ కాలం నాటినుండి ఇటువంటి ఆచార సంప్రదాయాలు పాటించడం ఎంతో గొప్ప విషయమని నేడు ఇటువంటి కార్యక్రమాలు జరపడంలో పల్లెలు పట్టు కొమ్మలుగా నిలుస్తున్నాయని, ఆస్వామి అమ్మవార్ల దయతో అందరు సుభిక్షంగా అష్ట ఐశ్వర్యలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ మండల అధ్యక్షులు మేచినేని నవీన్ రావు, మాజీ జడ్పీటీసీ ఆకుల



శ్రీలతమధుసూదన్, మాజీ సర్పంచ్ రామిడి సురేందర్ రెడ్డి, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సొంతింటి కల నెరవేరింది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

రామడుగు ప్రభాతవార్త:



పేదవాడి సొంతింటి కల నెరవేరిందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకురామడుగు మండలంలోని అన్ని గ్రామాల్లోని దాదాపు 737 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన అందజేసి మాట్లాడారు.పేదవాడి చిరకాల స్వప్నమైన స్వంత ఇంటి నిర్మాణం కోసం గత ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో సహాయం అందించిన పాపాన పోలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ఈ రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా చొప్పదండి నియోజకవర్గంలో గూడు లేని పేదలకు ఇళ్లు ఇచ్చే బాధ్యత మాదేనని అన్నారు. గత ప్రభుత్వం లాగా ఉన్నోడికే కడుపు నింపే కార్యక్రమాలే కాకుండా ప్రజా ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం పేద, బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకునే చేస్తున్నామని కాబట్టి మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ మనందరి మంచికోరే కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉండాలన్నారు. సంక్షేమ పథకాలే కాకుండా మండలంలో అత్యధిక నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని రాబోవు స్థానిక సంస్థలలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో , మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, పలువురు అధికారులు, ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన తుడి లచ్చన్న

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర మండలం కాచిరెడ్డి పల్లి గ్రామంలో దేశెట్టి వీర మల్లయ్య కు చెందిన రెండు ఎడ్లు పిడుగుపాటుతో చనిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న సామాజికవేత్త తుడి లచ్చన్న వారి కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జోగి సాగర్, ఠాగూర్,టి ఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బుధవారం సాయంత్రం తప్పిపోయిన 5 సంవత్సరాల బాలికను గమనించిన స్థానికులు అక్కడే విధులు నిర్వహిస్తూన్న ట్రాఫిక్ ఎస్ఐ రవికాంత్కు సమాచారం అందించగా వెంటనే తన సిబ్బందితో పాప తల్లిదండ్రుల గురించి ఆరా తీయగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ అయ్యారని తెలుసుకొని తల్లిదండ్రుల వద్దకు పాపను చేర్చారు. పిల్లలతో బయట ప్రాంతాలకు వచ్చినప్పుడు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని పిల్లల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. తమ పాపను అప్పగించినందుకు ఎస్సై, సిబ్బందికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## పశువుల అక్రమ రవాణా నివారణకు అప్రమత్తంగా ఉండాలి

### -కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

చొప్పదండి-ప్రభాతవార్త:



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం బుధవారం చొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్నకొండ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ చెక్ పోస్ట్ ను అక్రమ పశువుల రవాణా నివారణకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారుఈ సందర్భంగా కమిషనర్ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గూడ్స్ వెహికల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా పశువుల రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. విధులను నిర్వర్తించేటప్పుడు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాష్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై మామిడాల సురేందర్, ప్రొబేషనరీ ఎస్సై మనీషా తో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక వసతులు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీర్చాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వర్షాకాలం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు మెరుగుగైన వసతులు కల్పించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశరు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి మునిసిపల్ కమీషనర్ ఆకుల వెంకటేషుకు వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం బిజెపి నేత పల్లె సదానందం మాట్లాడుతూ, మునిసిపల్ పరిధిలోని 36వార్డుల్లో పరిశుభ్రత కనుమరుగయ్యిందని, డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు.

## సిఐగా బాధ్యతలు స్వీకరించిన ప్రదీప్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి సీఐగా ఏ ప్రదీప్ కుమార్ పదవి బాధ్యతలను బుధవారం స్వీకరించారు కరీం నగర్ రూరల్ సీఐగా విధులు నిర్వహించిన ఆయన చొప్పదండి సీఐగా బదిలీపై వచ్చారు బుధవారం బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తెలిపారు చట్ట పరి ధిలో పనిచేస్తానని చట్టాన్ని అతిక్రమిస్తే మాత్రం ఉపేక్షి ంచేది లేదని చెప్పారుసర్కిల్లోని చొప్పదండి, రామడుగు, గంగాధర నాయకులు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన దికొండ లక్ష్మిరాజం గత



పదిరోజుల క్రితం గుండె పోటు తో మృతి చెందగా ఆ కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించి నేనున్నానని భరోసా కల్పించారు తుడి లచ్చన్న ఈ మేరకు ఆ కుటుంబ సభ్యులకు పదివేల నగదును అందించి మానవ త్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా రాగంపేట గ్రామానికి చెందిన పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారుఈకార్యక్రమంలో ఠాగూర్ టీ ఎల్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ రామకృష్ణ మృతి తీరని లోటు

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని సాంబయ్య పల్లి మాజీ సర్పంచ్ ఉస్మానియా యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కొత్తపల్లి రామకృష్ణ మృతి తీరని లోటు అని చొప్పదండి



శాసనసభ్యులు మేడి పల్లి సత్యం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లయ్య మాజీ ఎంపీపీ చిలుక రవీందర్అన్నారు ఈ మేరకు అనారోగ్యంతో ఆయన హైదరాబాదులో మృతిచెందగా తార్నాక లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి మాట్లాడారు ఆయన విద్యారంగానికి ఎన్నో విశిష్ట సేవలను అందించాలని ఆయన సేవలను స్మరించారు గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్నలను పొందాలని అన్నారు ఆయన మృతి తీరని లోటు అని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల శాఖ అధ్యక్షులు కనమల్ల చంద్రయ్య ఆర్నకొండ మాజీ ఎంపీటీసీ గొల్ల సునంద గట్టయ్య పలువురు సంబయపల్లి కాట్నపల్లి ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

# బురదమయమైన రాజన్న ఆలయ గోశాల

**-బురదలో ఇబ్బందులు పడుతున్న కోడెలు**
**-కోడెలకు దాతలు అందించిన గడ్డి సైతం**
**వర్షంలోనే తడుస్తున్న దుస్థితి**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త :
వేములవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి తిప్పాపూర్‌లోని రాజన్న ఆలయ గోశాల దారుణంగా మారిపోయింది. గోశాల పూర్తిగా బురదమయం కావడంతో అక్కడి కోడెలు తీవ్ర అవస్థలు పడుతున్నాయి. బురదలో మగ్గిపోతూ వాటి ఆరోగ్యం దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోశాలలో పనిచేసే సిబ్బందికి సైతం బురదలో నడవడం కష్టంగా మారింది. దీంతో కోడెల సంరక్షణ మరింత భారంగా తయారైంది. కోడెల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, గోశాల సిబ్బంది డిమాండ్ చేస్తున్నారు. సుమారు 1500 కోడెలతో కిటకిటలాడుతున్న తిప్పాపూర్ గోశాలలో వర్షాకాలంలో వాటిని సంరక్షించడం కష్టతరంగా మారిందని సిబ్బంది వాపోతున్నారు. కోడెల కోసం దాతలు అందించిన గడ్డి సైతం వర్షంలో తడిచి పూర్తిగా పాడైపోతోంది. గడ్డిని నిల్వ చేయడానికి సరైన వసతులు లేకపోవడంతో ఆరుబయటే ఎక్కడబడితే అక్కడ పడేస్తున్నారు. వర్షంలో నానిన గడ్డిని కోడెలు తినలేకపోవడంతో వాటికి ఆహార కొరత ఏర్పడుతోంది. మరోవైపు, కోడెల పంపిణీపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఎప్పుడు పంపిణీ చేస్తారా అని పలువురు రైతులు ఎదురు చూస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి గోశాలలో మెరుగైన వసతులు కల్పించాలని, కోడెలకు సరైన సంరక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే కోడెల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని భక్తులు కోరుతున్నారు.



# రాజన్న గోశాలను పరిశీలించిన బిజెపి నేతలు

**కోడెల సంరక్షణ చర్యలు చేపడతారా..**
**రైతులకు పంపిణీ చేస్తారా:**
**రాపెల్లి శ్రీధర్**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:




బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో వేములవాడ దేవస్థానం గోషాల పరిశీలించారు. ఈ సంద ర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లా డుతూ రాజన్న దేవస్థానానికి కోడె మొక్కుల ద్వారా ఏటా కోట్ల రూపాయలు వస్తున్న ప్పటికీ భక్తులు ఇచ్చిన గడ్డిమోపులు షెడ్లు వేసి కాపాడలేని పరిస్థితిలో అధికారులు నిరక్ష్య్యం చేస్తూ గోశాల మొత్తం బురదమయం అయినా కూడా సిసి వేయించ లేని స్థితిలో అధికారులు ప్రభుత్వం ఉన్నారని అలాగే ఇక్కడ దాదాపు మూడు నుంచి నాలుగు వందల కొళ్లగలకు మాత్రమే ఏర్పాట్లు ఉన్న ప్రస్తుతం 1200 పైచిలుకు కొళ్లగలు ఉన్నప్పటికీ వాటిని రైతులకు పంపిణీ చేయకపోవడం శోచనీయమన్నారు. అలాగే నిత్యం రెండు మూడు కోడెలు చనిపోతున్నప్పటికిని వాటిపట్ల చర్యలు తీసుకో వడం లేదని మండిపడ్డారు. వెంటనే గోశాల లో సిసిటివి ఏర్పాటు చేసి తగినన్ని షెడ్లు నిర్మించి సిబ్బందిని కూడా సరిపడ మందిని సమకూర్చి కోళ్లగల సంరక్షణ చేయకపోతే త్వరలోనే బీజేపీ జిల్లా పక్షాన కూడా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కట్కం శ్రీనివాస్ యువర్ మోర్చా ఉపాధ్యక్షులు బుర్ర మనీష్ గౌడ్ ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు తడక రాజు ప్రధాన కార్యదర్శి నేరెళ్ల సాయి బచ్చు వంశీ సత్యం తదితరులు పాల్గొన్నారు.

---

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం పట్ల సంబరాలు

చందుర్తి మే 28 ప్రభాతవార్త:



వేములవాడ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరు కావడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరి పారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామ స్వామి మాట్లా డుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృ ద్ధితోపాటు సం క్షేమం, విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ వేములవాడ నియోజక వర్గానికి 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను మంజూరు చేస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని అన్నారు. కార్పొరేట్ విద్యను పొందలేని నిరుపేద విద్యార్థులు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో విద్యను అభ్యసించడం ద్వారా జాతీయ స్థాయిలో ఉన్నతమైన విద్యను అభ్యసించి భావితరాలకు ఉపయోగపడే విధంగా తయారవుతారని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ నియోజకవర్గానికి కావలసిన మౌలిక వసతులతో పాటు విద్య, వైద్యానికి అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేయడం ప్రభుత్వానికి ప్రజలకు మధ్య విధేయుడుగా ఉంటూ మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం శుభపరిణామం అన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం. నాయకులు గొట్టే ప్రభాకర్, మ్యాకల గణేష్, ఎగోలపు శ్రీనివాస్, మ్యాకల పర్శరాములు, ఎనగంటి శంకర్, సంటి దాసు, బాణాల రవీందర్ రెడ్డి, దారం చంద్రం, మర్రి కృష్ణ, పులి నారాయణ, దేవస్వామి తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ విప్ పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

చందుర్తి మే 28 ప్రభాతవార్త:
ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పై సోషల్ మీడియాలో అసత్యపు ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి అన్నారు, ఈ మేరకు చందుర్తి ఎస్ఐ అంజయ్యకు ఫిర్యాదు చేశారు, ఆది శ్రీనివాస్ పై తప్పుడు కథనం రాసిన తెలుగు స్క్రైబ్ డిజిటల్ పత్రిక పై దాన్ని నిర్వహిస్తున్న యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే అట్టి తప్పుడు న్యూస్ ను వివిధ సోషల్ మీడియా మాధ్యమాలలో ప్రచారం చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఫిర్యాదు చేశారు.




# వేములవాడ వార్త

# బిజెపి నాయకులను చంపుతానని బెదిరించిన వ్యక్తి పై చర్యలు తీసుకోండి

**-అర్బన్ మండల బిజెపి అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామంలో ప్రభుత్వ భూమి 40 ఎకరాలు కబ్జా చేస్తూ నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేయాలని బిజెపి నాయకులు అధికారులు కోరడంతో మంగళవారం ఉదయం రెవిన్యూ అధికారులు అట్టి అక్రమ కట్టడాలను కూల్చివేశారు. దీంతో ఆ గ్రామంలో పోలీసులు144 సెక్షన్ విధించారు .. అయితే అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిజెపి నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ చంపుతా నరుకుతా అంటూ వ్యాఖ్యలు చేశాడని ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వేములవాడ అర్బన్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సిఐ వీరప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకుల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. ఒక మతానికి మద్దతు పలకడం సరికాదని, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గుండె కర్ర లక్ష్మణ్, నాగుల పూర్ణ చందు గౌడ్, పోచంపల్లి భాను, కొలనూరి సంజీవ్, చొక్కాల మధు, కంసాని రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మూడపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

చందుర్తి మే 28 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో కుమ్మరి (శాలివాహన సంఘం) ఆధ్వర్యంలో బుధవారం పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించిన గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డప్పు చప్పుళ్ళు, బైండ్ల వారి నృత్యాలతో గ్రామ మార్మోగింది, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం స్థానిక నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆ పోచమ్మ తల్లి ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా పండి అన్ని వర్గాల ప్రజలతో పాటు రైతు వర్గం కూడా బాగుండాలని అమ్మ వారిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాణాల రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏసు దాసు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలు, నాయకులు వట్టిమల్ల రవి, నీరటి ప్రసాద్, బద్దం దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత

**-ఆర్జీ 3, ఎపిఎ ఏరియా లో పర్యటించిన డైరెక్టర్ శాస్త్రవేత్త కె.తరుణ్ కుమార్**

రామగిరి ప్రభాతవార్త:





పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ ను వాడద్దని కేంద్ర పర్యావరణ అండ్ అటవీ శాఖ డైరెక్టర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ అన్నారు.బుధవారం రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో డైరెక్టర్ పర్యటించారు. ముందుగా జియం కార్యాలయము నందు 22 మే నుండి 5 జూన్ వరకు నిర్వహిస్తున్న పర్యావరణ వక్షోత్స వాల అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర పర్యావరణ అండ్ అటవీ శాఖ డైరెక్టర్, శాస్త్రవేత్త హైదరాబాద్ రీజియన్ కె.తరుణ్ కుమార్ పాల్గొని జిఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు ఉద్యోగులకు జ్యూట్ బ్యాగ్స్ అందజేశారు.తదుపరి జియం కార్యాలయ ఆవరణ లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవాలని, ముఖ్యంగా ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ ను అసలే వాడద్దని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఓసిపి1 ఉపరితల గని రెమిడేషన్ ప్లాన్ లో భాగంగా జూలపల్లి, ముల్కలపల్లి, పన్నూర్, రత్నాపూర్, నాగేపల్లి గ్రామాలలో చేపట్టిన చెక్ డ్యామ్ లు, సీసీ రోడ్లు, సోలార్ లైట్లు, ఇంకుడు గుంతలు, బస్ షెల్టర్లు, ప్లాంటేషన్ పనులను పరిశీలించారు. ఓసిపి1 ఉపరితల గని లోని వ్యూ పాయింట్, పండ్ల మొక్కల పెంపకం, విండ్ బ్యారియర్, గ్రీన్ బ్యారియర్, ఎస్ టి పి ప్లాంట్ మొదలగునవి పరిశీలించారు. ఓసిపి 1 రెమిడేషన్ ప్లాన్ లో భాగంగా చేపట్టిన పనుల వివరాలను రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు తెలియ జేశారు. కార్యక్రమంలో కార్పొరేషన్ ఎన్విరాన్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ సైదులు, ఎస్వోటు జియం ఎం.రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ఫైనాన్స్ ఎజియం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఎన్విరాన్మెంట్స్ డీజీఎంలు పి.రాజారెడ్డి, కిషన్, సివిల్ డిజియం రాజేంద్రకుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫారెస్ట్రీ విభాగాధిపతి కళ్యాణ్,కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ విభాగం అధికారులు సిహెచ్. శ్రీనివాస్, రవి కిరణ్ తోపాటు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

---

# రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు పటిష్ట కార్యాచరణ- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

**లబ్దిదారులకు వ్యాపార నైపుణ్యాలపై సంపూర్ణ శిక్షణ**

**జూన్ 2 నాడు యువ వికాసం లబ్దిదారులకు పోసిడింగ్స్ పంపిణీ**

**రాజీవ్ యువ వికాసం అమలుపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.





రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణా రావు హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ పాల్గొన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పొందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువతను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్‌గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జిడిపి వృద్ధిలో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండిరగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేక్షించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇన్‌చార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసంపై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్దిదారులకు ప్రెసిడెంట్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. అనంతరం బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# ప్రజలందరి భాగస్వామ్యంతోనే మానవ అక్రమ రవాణా సమూలంగా నివారించవచ్చు

**జిల్లా విద్యాశాఖ అధికారిని డి.మాధవి, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామకృష్ణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త:




ప్రజలందరి భాగస్వామ్యంతోనే మానవ అక్రమ రవాణా సమూలంగా నివారించవచ్చుని జిల్లా విద్యాశాఖ అధికారిని డి.మాధవి, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ బలరామకృష్ణ అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ, రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పెద్దపల్లి బాలికల జడ్పిహెచ్ఎస్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచం వ్యాప్తంగా అత్యంత వేగంగా విస్తరిస్తూ ఎంతో మంది అమ్మాయిల జీవితాలను నాశనం చేస్తున్న నేరపూరితమైన చర్యని, దీనికి పేద, మధ్య తరగతి అమ్మాయిలు, మహిళలు ఎక్కువగా గురవుతున్నారని, సమాజంలో ప్రజలతో, విద్యార్థులతో సన్నిహితంగా ఉండి గమనించి వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్స్ లలో వారికి అవగాహన కల్పించాలని, సైబర్ ట్రాఫికింగ్ అనేది చాలా వేగంగా విస్తరిస్తున్న జఠిలమైన సమస్య కాబట్టి పిల్లలకు ఫోన్ ఉపయోగించడం ద్వారా వచ్చే నష్టాలను తెలియజేయాలన్నారు. సమాజంలో ఉన్న చాలా సమస్యలకు ఆర్థిక కారణాలతోపాటు, సామాజిక కారణాలు దోహదం చేస్తాయని, మన చుట్టుపక్కల ఉండే ఇలాంటి వాళ్ళను ట్రాఫికెర్స్ టార్గెట్ చేసి, మాయమాటలు, ఉద్యోగం సినిమా అవకాశం అంటూ పట్టణాలకు తీసుకెళ్లి వ్యభిచార గృహాలలో అమ్ముతున్నారని, మన డిపార్ట్మెంట్ జిల్లా నుండి గ్రామ స్థాయి వరకు అందరూ అవగాహన కలిగి ఉండి, అప్రమతం చేయడం ద్వారా దీన్ని నిర్మూలించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓజి కవిత, ప్రధానోపాధ్యాయురాలు టి.అరుణ, ప్రజ్వల సిబ్బంది అంబర్ సింగ్, జిల్లాలోని కెజిబివి,ఆదర్శ పాఠశాల, పలు రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## ఆపరేషన్ సిందూర్ తో మన దేశ సత్తా ఏంటో పాకిస్థాన్ కి చూపించాం

**పెద్దపల్లి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి**

మంథని,ప్రభాతవార్త :



ఆపరేషన్ సింధు ద్వారా భారత దేశ సత్తా ప్రపంచానికి చాటు చూపించామని పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం మంథని పట్టణంలో తిరంగా యాత్రలో బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం అయన మాట్లాడుతూ భారత దేశ సైనికుల విరోచిత పోరాటంతో పాకిస్తాన్ ఉగ్రముకల భరతం పట్టి ప్రపంచ యవనికపై భారత జాతి కీర్తి ప్రతిష్టలను సగర్వంగా చాటిన వీర సైనికుల విజయోత్సవాన్ని పురస్కరించుకొని మంథని నియోజకవర్గకేంద్రంలో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈ ర్యాలీలో రాజకీయ్టలకు మతాలకు అతీతంగా జాతీయవాదులు,ఆపరేషన్ సిందూర్ మద్దతుదారులు అధికసంఖ్యలో పాలొని విజయవంతం చేయడం ఆనందంగా ఉందని అన్నారు. పహాల్గం ఉగ్ర దాడికి దీటైన జవాబు అని, శత్రువు దేశాల కి భారత్ దేశ సత్తా ఏంటో అర్థం అయిన్ది, సింధు జలాలు పాకిస్థాన్ కి చుక్క నీరు లేకుండా చేసి, ఉగ్రవాదులు దాడి కి పతీకారంగా చేయడమే కాకుండా, పాకిస్థాన్ లోని ఉగ్రవాదుల స్థావరాలను నెల మట్టం చేసి వందల కి ఉగ్రవాదులను మట్టు పెట్టింది, భారత్ వైపు కన్ను ఎత్తి చూడాలంటే భయం పుట్టేలా నరేంద్ర మోడీ చేసారని అన్నారు.బీజేపీ సీనియర్ నాయకులు చల్లా నారాయణ రెడ్డి,కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్,మల్కా మోహన్ రావు,పోతారవేణి క్రాంతికుమార్, సబ్బానీ సంతోష్, విరావేన రాజేందర్, కొయ్యడ సతీష్, మారం శ్రీనివాస్ రెడ్డి,మేడిపల్లి పూర్ణ చందర్, పాగే రంజిత్,రాంశెట్టి మనోజ్, కొంద్రు లక్ష్మణ్,ప్రభాకర్,కొత్త శ్రీనివాస్,తొట్ల రాజు,రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 1 ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులతో జిఎం డి.లలిత్ కుమార్ ఏరియా స్థాయి స్ట్రక్చర్ సమావేశంను బుధవారం నిర్వహించారు. నవంబర్ 2024 నుంచి ఏప్రిల్ 2025 వరకు గత ఆరు నెలలుగా జరిగిన సమావేశంలో పొందు పరిచిన సమస్యలు, పరిష్కారం అయిన సమస్యల గురించి గుర్తింపు సంఘం ప్రతినిధులతో సమావేశం చేపట్టారు. గుర్తింపు సంఘం ప్రతినిధులు గత ఆరు నెలలుగా చేపట్టిన నిర్మాణాత్మక సమావేశం, వారు తెలిపిన సమస్యలు అందులో పరిష్కారం అయిన, పరిష్కారం కాని సమస్యలు గురించి చర్చించారు. ఇంకా ఏమైనా పరిష్కారం కాని సమస్యలు ఉన్నట్లయితే వెంటనే అవి పరిష్కారం చేసేలా చూడాలని జిఎం, సంబంధిత అధికారులను ఆదేశించారు.సాద్యమైనంత త్వరలో అన్ని సమస్యలను పరిష్కారం చేయటం జరుగుతుందని జిఎం అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,రంగు శ్రీనివాస్,మహేష్,మల్లికార్జున్,అశోక్,స్వామి,సిద్దమల్ల రాజు, గోపాల్ సింగ్, కిరణ్ బాబు, డివి రావు, ఆంజనేయులు, చిలుక శ్రీనివాస్, రమేష్, జితేందర్ సింగ్, ధనలక్ష్మి బాయి, వీరా రెడ్డి, వర ప్రసాద్, రవీందర్ రెడ్డి, హన్మంత రావు, శ్రావణ్ తదితరులున్నారు.

# కార్పొరేట్‌కు ధీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

**ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల ట్రైనింగ్‌లో పాల్గొన్న అంజి రెడ్డి మాట్లాడారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదుకున్నానని గుర్తు చేస్తూ పిల్లలకు ఉపాధ్యాయులు దేవుళ్ల లాంటి వారని అన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పే విధంగా విద్యలో మార్పులు వస్తున్నాయని, ఇందుకు తనవంతు కృషి కూడా తప్పకుండా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ముందుకు సాగాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తాను ముందుండి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ మాధవి, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, శివం గారి సతీష్, మంథెన కృష్ణ, కాసనగట్టు విజయ్, సందీప్, రామగిరి అఖిల్, మెరుగు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# 30 రోజులలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్**

**బోయినిపల్లి, ప్రభాతవార్త:**





బోయినిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పనులు 30 రోజుల లోగా తప్పనిసరిగా ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లబ్దిదారులకు సూచించారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బోయినిపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ లో రెండో విడత క్రింద 709 ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యంతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో పైలెట్ గ్రామం గా ఎంపిక చేసుకొని మొదటి విడత క్రింద 109 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయగా నేడు 50 శాతం వరకు పూర్తయ్యాయని, ప్రభుత్వం వారికి చెల్లింపులు కూడా చేస్తుందని అన్నారు. రెండో విడత కింద మండల వ్యాప్తంగా 709 లబ్దిదా రులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఇందిరమ్మ ఇండ్ల ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని, వీరు కూడా ఇంటి నిర్మాణ పనులు 30 రోజుల లోగా తప్పనిసరిగా ప్రారంభం చాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లో మాత్రమే నిర్మించాలని అన్నారు. జిల్లాలో 40 వేల మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారని, నిరు పేదలకు ముందుగా మంజూరు చేయాలని ప్రభుత్వం సూచనల మేరకు లబ్దిదారుల ఎంపిక చేశామని, 3 నెలల వ్యవధిలో ఇండ్ల నిర్మాణం పనులు పూర్తి చేసుకొని రానున్న పండుగలు నూతన గృహాల్లో జరుపు కోవాలని కలెక్టర్ సూచించారు.ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత 1లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే 1లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తర్వాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని అన్నారు.30 రోజుల లోగా ఏంటి నిర్మాణ పనులను లబ్దిదారులు ప్రారంభించాలని లేని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో లబ్దిదారులకు ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగం చుకుంటూ లబ్దిదారులు నాణ్యమైన ఇంటిని నిర్మించుకోవాలని, సొంత స్థలంలో మంచి ఇండ్లు నిర్మించుకొని ప్రజల సంతో షంగా ఉండాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత స్థలం ఉన్న నిరు పేదలను గుర్తించి బోయిని పల్లి మండలంలో 709 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల హృదయాల్లో స్పష్టమైన ముద్ర వేసుకునేలా సిరిసిల్ల కలెక్టర్ పని తీరు ఉందని ఎమ్మెల్యే ప్రశంసించారు. బోయినిపల్లి మండలంలో ఇటీవల పేద మహిళ ఇళ్ళు కాలిపోతే సాయంత్రం వరకు 50 వేల రూపాయల ప్రభుత్వ సహాయంగా చెక్కు మంజూరు చేశారని, నీరోజపల్లి గ్రామం లో కూడా విద్యుత్ షాక్ తో మరణిస్తే ఆ కుటుంబానికి కూడా కలెక్టర్ సహకరించారని, మానవీయ కోణంతో పని చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.మిడ్ మానేరు బాధితులకు న్యాయం చేయడం కోసం త్వరలో అదనంగా మరో 1000 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. బోయినిపల్లి మండలంలో 4153 రైతులకు 36 కోట్ల 63 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని, గతంలో కేవలం 13 కోట్ల మాత్రమే జరిగాయని ఎమ్మెల్యే తెలిపారు.ఆర్థికంగా రాష్ట్రం ఇబ్బందులు పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి యూనిట్లు, ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, 22 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 12 వేల 600 కోట్లతో 2 లక్షల 10 వేల ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూముల అభివృద్ధి చర్యలు చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్, పిఏసి చైర్ పర్సన్ వెంకట రామారావు, సెజ్ సంచాలకులు సుధాకర్, పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి వినోద్, ఎంపీడీవో జయశీల సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు సురేందర్ రెడ్డి, రమణారెడ్డి, సుధాకర్, మహేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ధర్మపురి,ప్రభాతవార్త:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకల్ని స్థానిక టిడిపి నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి,ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణ నియమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉప్పుల రామకృష్ణయ్య, వెన్నం గంగారెడ్డి, అయ్యోరి శంకరయ్య,తిరుమందాస్ శ్రీనివాస్, గుండారపు రాజశేఖర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## అంతర్ జిల్లా చెక్ పోస్ట్‌లు ఏర్పాటు

**-ఎస్సై ఉమాసాగర్**

**ఎండపల్లి ప్రభాతవార్త:**



పశువుల అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై ఉమాసాగర్ మండలంలోని రాజారాంపల్లిలో అంతర్ జిల్లా చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల రవాణా అనేది నియమ నిబంధనల ప్రకారమే జరగాలని,అనుమతి పత్రాలు లేకుండా ఆవులు,దూడలను రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.పశువులను రవాణా చేసే ప్రతి వాహనంతో చెల్లుబాటు అయ్యే పత్రాలు తప్పనిసరిగా ఉండాలనీ, ఎవ్వరు తమ ఆధారాలు లేకుండా రవాణాలో పాల్గొనరాదని సూచించారు.ఏ వ్యక్తి లేదా సంస్థ స్వయంగా వాహనాలను ఆపకూడదనీ, ఈ విషయంలో పోలీసులకు ప్రజలు సహకరించాలని వారు కోరారు .ఎవరైనా అనుమానాస్పద పశువుల రవాణా గమనించిన పక్షంలో వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలనీ సూచించారు.

## సూచిక బోర్డులో తప్పులు.. వాహనదారుల తిప్పలు...

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**




ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతాని కి వెళ్లే వాహ నదారులకు దారి, దూరం తెలపటానికి ప్రయా ణం సురక్షి తంగా ఉండ టానికి రహదారి వెంట ఆర్ అండ్‌బి శాఖ సూచిక బోర్డు లు ఏర్పాటు చేస్తారు. అధికారుల నిర్లక్ష్యం మూ లంగా గొల్లపల్లి మం డల కేంద్రంలో ఏర్పా టు చేసిన సూచిక బోర్డులో తప్పిదాల వల్ల వాహన దారులు ఇబ్బంది పడాల్సిన వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రహదారి పక్కన ఏర్పాటు చేసిన బోర్డులో గుంజ పడుగు,లింగాపూర్, తిర్మలాపూర్ గ్రామాల సూచిక తప్పుగా ఉండటం వల్ల దూర ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి సూచిక బోర్డులో ఉన్న లోపాలను సరిచేసి నూతన బోర్డు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఉచిత వేసవి కాల శిక్షణ శిబిరం ముగింపు

**జూలపల్లి,ప్రభాతవార్త:**

న్యూ లియోన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్కార్ 2025, 30 రోజుల వేసవి కాల శిక్షణ శిబిరం బుధవారం సాయంత్రం ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డి. కల్పన ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో 30 రోజులు విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయం అన్నారు.విద్యార్థులు ఇక్కడ నేర్చుకున్న ఎన్నో విలువైన విషయాలు రానున్న రోజుల్లో ఆచరిస్తూ గొప్ప స్థానానికి వెళ్లాలని అన్నారు.అనంతరం విద్యార్థులు, తల్లితండ్రులు శిబిరం నిర్వహణ పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాహెర్ పాషా,రామకృష్ణ ,వివేక సేవాసమితి కరీంనగర్ డైరెక్టర్ విజయ్,అధ్యాపకులు సుజిత్, రాజిరెడ్డి,మహేందర్ రెడ్డి, అమరగాని ప్రదీప్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్, మహిపాల్ రెడ్డి,ఎలిగేటి శ్రీనివాస్, అశోక్ కుమార్,రాజు,నాగరాజు పాల్గొన్నారు .

# యువత వ్యాపారంతో లబ్ధి పొందాలి

## జూన్ 2 నాడు యువ వికాసం లబ్ధిదారులకు పోసిడింగ్స్ పంపిణీ

## రాజీవ్ యువ వికాసం అమలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లాభసాటి వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ జరిగేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రాజీవ్ యువ వికాసం అమలుపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. రాజీవ్ యవ వికాసం పథకం అమలుకు సంబంధించి చేపట్టిన చర్యలను అధికారులు వివరించారు. ..డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వాలు కార్పొరేషన్ ద్వారా మొక్కుబడిగా పథకాలు అమలు చేశాయని, తమ ప్రభుత్వం లక్షలాది మంది యువతకు స్వయం ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధితో రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేస్తుందని అన్నారు. యువ వికాసం పథకం క్రింద వచ్చే సహాయంతో యువత వ్యాపారం చేసి లబ్ది పొందాలని, 8 వేల కోట్ల రూపాయలతో దాదాపు 5 లక్షల మంది యువత ను వ్యాపార వేత్తలుగా మారుస్తున్నామని, ప్రభుత్వం పెట్టే ప్రతి పైసా పెట్టుబడి ఎలా పనిచేస్తుందో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, రాష్ట్ర జీడిపి వృద్ధి లో ఈ పథకం భాగస్వామ్యం కావాలని అన్నారు. మనం మంజూరు చేసిన యూనిట్ల గ్రౌండింగ్ చేసిన తర్వాత వాటి పని తీరు పర్యవేకించేందుకు జిల్లాలో కమిటీ ఏర్పాటు చేయాలని అన్నారు. మే 29, 30 తేదీలలో జరిగే ఇంచార్జి మంత్రి వర్యుల సమావేశాలలో రాజీవ్ యువ వికాసం పై చర్చించి తుది జాబితా ఆమోదం చేయాలని అన్నారు. జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ దినోత్సవ నాడు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, అందులో యువ వికాసం లబ్ధిదారులకు ప్రెసిడెంట్ పంపిణీ చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు...బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాజీవ్ యువ వికాసం పథకం నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, లబ్దిదారుల ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసే లబ్దిదారులకు అవసరమైన శిక్షణ సంపూర్ణంగా అందించిన తర్వాత యూనిట్ గ్రౌండింగ్ పై దృష్టి పెట్టాలని అన్నారు ప్రభుత్వం చేసే ఖర్చు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని , ఒకే రకమైన యూనిట్లు గ్రౌండ్ కాకుండా చూడాలని అన్నారు. వాహనాలు, ట్రాలీలు, కిరాణా షాపు వంటి యూనిట్ల తక్కువగా గ్రౌండ్ చేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, 6250 కోట్ల సబ్సిడీ, 1667 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు మొత్తం దాదాపు 8 వేల కోట్ల రూపాయలతో 5 లక్షల మంది యువతకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రభుత్వ అందించే సహాయంతో యువత స్వయం ఉపాధి పొందాలని, రాజీవ్ వివో వికాసం ద్వారా ఆర్థిక ప్రగతి జరగాలని, యువతకు ఉపాధి అవకాశాలు జరగాలని ఆర్థిక జిల్లా కలెక్టర్లు యూనిట్ గ్రౌండింగ్ చేయాలని సీఎస్ సూచించారు.ఒకే రకమైన యూనిట్ల మంజూరు కాకుండా జాగ్రత్తలు వహించాలని, మనం మంజూరు చేసే యూనిట్ క్షేత్రస్థాయిలో వయబుల్ కావాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు పూర్తి సహకారం

### ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లాకు ప్రథమ స్థానం : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పురోగతి తదితర అంశాలపై ఆయా మండల ప్రత్యేక అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్రంలో జిల్లా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో ప్రథమ స్థానంలో నిల్పడంలో కృషి చేసిన అధికారులందరికీ కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఇదే విధంగా ఇండ్ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వివిధ దశల్లో మొత్తం పది ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు దానికి సంబంధించి ఆయా గ్రామాల కార్యదర్శులు, పట్టణాల్లో వార్డ్ ఆఫీసర్లు తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇసుక తరలించే ట్రాక్టర్ పై స్పష్టంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆ ట్రాక్టర్, డ్రైవర్ వివరాలు తహసిల్దార్ కార్యాలయంలో ఉండాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా చూడాలని సూచించార్దు స్టీల్, సిమెంటు ధరలను ఆయా కంపెనీలతో మాట్లాడే రాష్ట్ర ప్రభుత్వం తగ్గించే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇటుకల ధరలను నియంత్రించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలకు ఇటుక బట్టీలు, సెంట్రింగ్ దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే పేదల ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆయా గ్రామాల కార్యదర్శులు, వార్డ్ ఆఫీసర్లు ఇండ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే ఫోటోలు తీసి ఆన్లైన్లో అప్లోడ్ చేసి చేయాలని ఆదేశించారు. మోడల్ హౌస్ ల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ లను ఇందిరమ్మ లబ్ధిదారులకు చూపించాలని పేర్కొన్నారు.100 ఇండ్లకు రూ. కోటి సాయం లబ్ధిదారులు ఖాతాల్లో జఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల జారీలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం జిల్లాకు మంజూరు అయిన 7862 ఇండ్లకు గాను 7808 అలాట్మెంట్ ఆర్డర్లు లబ్ధిదారులకు అందజేసినట్లు వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గంలో ఫేజ్ 1,2 లో కలిపి 2575 ఇండ్లు, సిరిసిల్ల నియోజకవర్గంలో ఫేజ్ 1,2 లో కలిపి 3608 ఇండ్లు, చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలో ఫేజ్ 1,2 లో కలిపి 820 ఇండ్లు మంజూరు పత్రాలు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంతో కలిసి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మానకొండూర్ నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఫేజ్ 1లో 42 ఇవ్వగా, ఫేజ్ ,2లో 763 మంజూరు పత్రాలు పంపిణీ చేయనునట్లు పేర్కొన్నారు. ఫేజ్ 1 కింద జిల్లాలో మొత్తం 439 ఇండ్లు మంజూరు చేయగా, 135 ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వీటిలో 100 ఇండ్లకు గాను కోటి రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో మొదటి విడత సహాయం జమ అయ్యాయని కలెక్టర్ వెల్లడించారు. మిగ తా ఇండ్ల సహాయం కూడా త్వరలోనే లబ్ధిదారులు బ్యాంక్ ఖాతా ల్లో జమకానుందని తెలిపారు. జిల్లాలోని 11 మండలాల్లో మొదలు పెట్టిన మోడల్ హౌస్ లలో బేస్మెంట్ లెవెల్ లో మూడు, రూఫ్ లెవెల్లో రెండు, స్లాబ్ లెవెల్ లో ఆరు ఇండ్లు ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మంజూరు పత్రాలు పొందిన లబ్దిదారులం దరూ త్వరితగతిన ఇండ్ల నిర్మాణాన్ని మొదలు పెట్టి, ప్రభుత్వ సహాయా న్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా హౌసింగ్ పీడీ శంకర్, ఆయా మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.






































# ప్రవేశించిన రుతుపవనాలు

నాలుగు రోజుల పాటు వర్షాలు
ఈ నెల 29 నుండి జూన్ 1 వరకు వర్షాలు
ఉరుములు మెరుపులతో పిడుగులు పడే అవకాశాలు
ప్రతి సంవత్సరం జూన్ 10 లోపు రుతుపవనాలు ప్రవేశం
ఈ సంవత్సరం 15 రోజులు ముందుగానే రుతుపవనాలు రాక
కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి ధాన్యం
రైతుల ప్రముత్తంగా ఉండాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



నాలుగు రోజులు ఉరుములు మెరుపులతో వర్షాలు కురువనుండగా రైతులు వృద్ధులు చిన్నారులు , వాహనదారులు,అప్రమత్తంగా ఉండాలి.ప్రతి సంవత్సరం ఋతుపవనాలు జూన్ 10 లోపు ప్రవేశించనుండగా ఈ సంవత్సరం ఋతుపవనాలు మే 26న, ప్రవేశించడంతో 15 రోజుల ముందుగానే ప్రవేశించడంతో ఉరుములు మెరుపులతో వర్షాలు కురుస్తున్నాయి.గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో రైతులు ఇబ్బంది పడడంతో పాటు ధాన్యం కేంద్రాలలో అనేక ప్రాంతాలలో వర్షాలు కారణంగా వారి ధాన్యం తడిసి ముద్ద కాగా కొన్ని ప్రాంతాలలో ధాన్యం తడిసి మొలకలు వచ్చినాయి. వాతావరణం మబ్బు కారణంగా ఎండలు లేకపోవడంతో తేమ శాతం రాక రోడ్ల వెంట, ధాన్యం కేంద్రాలలో ధాన్యం పోసి తేమ శాతం వచ్చినాకనే ధాన్యం తూకం వేయడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అకాల వర్షాలతో రైతులు ధాన్యం కేంద్రాల వద్దన్ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. గత పది రోజులుగా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. పగటి ఉష్ణోగ్ర33-36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రత 24-27 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు నాలుగు రోజుల వాతావరణం**
**(మే 29 నుండి జూన్ 1 వరకు):**

రానున్న 4 రోజులలో జిల్లాలో అతి తేలికపాటినుండి తేలికపాటి వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. పగటి (గరిష్ట ఉష్ణోగ్రత 33-35 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి(కనిష్ట ఉష్ణోగ్రత 27-28 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు. గాలిలోని తేమ ఉదయం 6880 శాతం ,మధ్యాహ్నం 45 58 శాతం మధ్య ఉండవచ్చు. నైరుతీ దిశ నుండి గాలులు సరాసరి గంటకు 721 కిలో మీటర్లవేగంతో వీచే అవకాశం వున్నది.వాతావరణ హెచ్చరిక :మే, 29, 30 వ తేదిలలో జిల్లాలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, పిడుగులు, ఈదురు గాలులతో (గంటకి 30నుండి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం కలదు.

**వ్యవసాయ సలహాలు....**

నైరుతి ఋతుపవనాలు 2025సంవత్సరంలో మే 26 న తెలంగాణ రాష్ట్రానికి ప్రవేశించాయి. ఇవి సాధారణంగా ప్రవేశించే జూన్ 10 తేది తో పోలిస్తే 15 రోజుల ముందుగానే ప్రవేశించాయి. ప్రస్తుతం రైతులు పచ్చిరొట్ట విత్తనాలు వెతుక్కోవాలి.

**పశు సంపద....**

రానున్న 4 రోజులలో జిల్లాలో వర్ష సూచన ఉన్నందున రైతులు కోసి ఎండబెట్టుకుంటున్నటివంటి వరి ధాన్యం,నువ్వులపై టార్పాలిన్ కవర్లను కప్పుకోవాలి. వీలైతే పంట ఉత్పత్తిని సురక్షి త ప్రదేశానికి తరలించుకుంటే ఎలాంటి నష్టం జరగకుండా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయిరానున్న 4 రోజులలో జిల్లాలో ఉరుములు, మెరుపులు మరియు పిడుగులతో కూడిన వర్ష సూచన ఉన్నందుపిడుగుపాటు నుండి పశువులను



కాపాడడానికి, పశువులను మేపడానికి పంపకుండా, చెట్ల కింద కట్టిఉంచకుండా, పశువుల పాకలలోనే కట్టి ఉంచి మేతను అందించాలి.

**ఇతర సాధారణ సలహాలు...**

ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే సూచనను అందించినప్పుడు రైతులు పాటించవలసిన జాగ్రత్తలు:వర్షం కురిసినపుడు చెట్ల క్రింద తలదాల్చుకోకూడదు. పిడుగులు పొడవైన చెట్ల మీద పడే అవకాశమేఎక్కువగా ఉంటుందిఎందుకంటేచెట్టులోని తేమ పిడుగును ఆకర్షించుకుంటుంది.విద్యుత్ సరఫరా అయ్యే పరికరాలకు (ముఖ్యంగా విద్యుత్ స్థంబాలు, సెల్ ఫోన్ టవర్లు, బోర్ పంప్‌సెట్లు) దూరంగా ఉండాలి. వాటి నుంచి వచ్చే నీటిని కూడా ఆ సమయంలో ఉపయోగించకూడదు. ఉరుములు మెరుపులు మెరుస్తున్నప్పుడు ఇండ్లలో టీవీలు ఫ్రిజ్లు కూలర్లు ఏసీలు తదితర వాటి విద్యుత్తు ప్లగులు తీసి ఉంచాలి, ఆ సమయంలో ఫోన్ మాట్లాడడం కానీ ,చార్జింగ్ పెట్టడం కానీ చేయవద్దు మెరుపులతో అవి షార్ట్ సర్క్యూటతో దగ్ధమయ్యే పరిస్థితిలు ఉంటాయి.బహిరంగ ప్రదేశాలలో పిడుగు పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది కాబట్టి బహిరంగ ప్రదేశాలలోఉండకూడదు.పంట పొలాలలో మొబైల్ ఫోన్లను వాడకూడదు. ఎందుకంటే మొబైల్ ఫోన్ల నుంచి వచ్చే సిగ్నల్‌పిడుగు పడే అవకాశాన్ని ఎక్కువ చేసి పిడుగును ఆకర్షించుకుంటుంది.నల్లని మబ్బులు ఆకాశం అంతటా విస్తరించి భారీ వర్షము కురుస్తున్నప్పుడు రైతులు పంట పొలాలలోతిరగకుండా ఏవైనా భవనాల కిందే తలదాల్చుకునే లాగా చూసుకోవాలి. ఒకవేళ వారికిఅందుబాటులో ఏదైనా భవనం లేకపోతే తాము ఉన్న స్థావరంలోనే మోకాళ్లపై కూర్చొని రెండుచెవులను తమ చేతులతో మూసుకోవాలి. నాలుగు రోజులు వర్షాలు ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలి. రైతులు పై సూచనలు సలహాలు పాటించాలి. వర్షాలు కొద్దిరోజుల నుండి కురవడంతో పాత ఇండ్లలో గుడిసెలలో నివాసం ఉండరాదు వర్షానికి అవి కూలిపోయే ప్రమాదాలు ఉంటాయి. గత కొద్దిరోజుల నుండి కురుస్తున్న వర్షాలు మరో నాలుగు రోజులు జూన్ 1 వరకు వర్షాలు ఉరుములు మెరుపులతో కురువనుండగా,రైతులు వృద్ధులు చిన్నారులు జాగ్రత్తలు పాటిస్తే ప్రాణ నష్టం ఆస్తి నష్టం తదితర ఏ లాంటి నష్టం జరిగే అవకాశాలు ఉండవు.

## ప్రజలకు మౌలిక వసతులు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీర్చాలి

**మునిసిపల్ కమీషనర్‌కు బిజెపి నేతల వినతి**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

వర్షాకాలం సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు మెరుగుగైన వసతులు కల్పించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశరు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి మునిసిపల్ కమీషనర్ ఆకుల వెంకటేషుకు వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం బిజెపి నేత పల్లె సదానందం మాట్లాడుతూ, మునిసిపల్ పరిధిలోని 36వార్డుల్లో పరిశుభ్రత కనుమరుగయ్యిందని, డ్రైనేజీ వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆరోపించారు. అంతర్గత రోడ్లు అధ్వాన్న పరిస్తితికి చేరుకున్నాయని, రంగంపల్లి చీకురాయి రోడ్డు విస్తరణ పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి మునిసిపల్ శాఖ పూర్తిగా నిరక్ష్యాన్లికి గురవుతోందని, సరిపడా నిధులు వెచ్చించడంలో సర్కారు పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నడుస్తున్న రెస్తారెంట్లు, బిర్యాని సెంటర్లు, మండి హౌజులు, కళ్యాని బిర్యాని, టే, టిఫిన్ హోటల్లపై చర్యలు తీసుకోవాలని సదానందం కోరారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు పిట్ట భాస్కర్, జట్టి రాజు, సాయికృష్ణ, భూషనవేని శ్రీనివాస్, నరేష్, శివంగారి సతీష్, రాజేశం, అక్కెపల్లి క్రాంతి కుమార్, ఎం డి ఫహీం, మోర మనోహర్, కాసనగొట్టు విజయ్, మంథని కృష్ణ, అభి, రామగిరి అ ఖిల్, రెవెల్లి సందీప్, వెంకటేష్, సోడా బాబు, చాతరాజు రమేష్, మేరుగు రమేష్, కొమిరిశెట్టి రమేష్, మిట్టపల్లి వెంకటేషం, నూనేటి సంపత్, బండ కరుణాకర్, సుధాకర్, కుక్క అంజి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.ఎం.పి వైద్యుత్ నిర్వాకం మావోయిస్టులకు మందు గుండు తరలిస్తూ పట్టివేత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ ధరూర్ గ్రామంలో కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న ఆర్ఎంపి రాము అనే వ్యక్తి క్వారీల పేరు చెప్పి మావోయిస్టులకు పేలుడు పదార్థాలు తరలిస్తున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు పొలాస శివారులో అదుపులోకి తీసుకున్నారు అతని నుంచి జిలె టిన్ స్టిక్సు్న ఏడున్నర లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారని సమాచారం వివరాలు ఇలా ఉన్నాయి ధరూర్ గ్రామానికి చెందిన రాము 2017 లో భూపాల పట్నానికి చెందిన మహిళతో వివాహమైంది కొన్ని రోజుల క్రితం భూపాలపట్నం కి మకాం మార్చి సదరు ఆర్.ఎం.పి అక్కడే ప్రాక్టీస్ కొనసాగిస్తూ మావోయిస్టులకు సీక్రెట్ గా వైద్యం చేస్తూ వారితో స్నేహం కొనసాగిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోని కొంతమంది మావోయిస్టులతో ఇతనికి సంబంధాలు ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు గతంలోపేలుడు పదార్థాలను ఆరు లక్షలకు మావోయిస్టులకు విక్రయించాడని సమాచారం ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలోనే ఇతడికి మావోలతో ఉన్న సంబంధాలపై పోలీసు అధికారులు లోతైన విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## ప్రజా ప్రభుత్వంలో పేద వర్గాలకు పక్కా ఇండ్లు

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి పేదవారికి గృహ నిర్మాణం కొరకు ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం చేపడతామని ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇళ్ల నిర్మాణాలకు అనుమతి పత్రాలను అందజేస్తున్నామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లబ్ధిదారులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన అనుమతి పత్రాలను మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్ లో బుధవారం రోజున చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. ఇట్టి మహోన్నత కార్యక్రమానికి హాజరైన శాసనసభ్యులు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో 2014 సంవత్సరం నుండి రాష్ట్రంలో అర్హులైన ప్రజలకు ఏ ఒక్కరికి కూడా నివాస గృహాలు అందజేయలేదని 2014 ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నిరుపేద కుటుంబానికి నివాస గృహాలు నిర్మించి ఇచ్చిందని తర్వాత ప్రస్తుత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చొప్పదండి నియోజకవర్గం లోని కొడిమ్యాల మండలం నకు 475 ఇళ్ల మంజూరు చేసి బుధవారం రోజున అనుమతి పత్రాలను లబ్ధిదారులకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతేకాకుండా రైతులకు ఆసరాగా రైతులు తీసుకున్న రుణాలను రెండు లక్షల రూపాయల లోపు రుణమాఫీ చేసి రైతుల ఆశీర్వాదం పొందిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నిరుపేద కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మించడానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసి ఇల్లు నిర్మిస్తున్నదని దేశంలో 5 లక్షల రూపాయలు వెచ్చించి ఇండ్ల నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వం ఒక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనలు పాటిస్తూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరో విడత ఇండ్ల పంపిణీ పత్రాలు అందించే సమయానికి మొదటి విడత పూర్తి చేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, మల్యాల సిఐ నీలం రవి, ఎంపీడీవో స్వరూప, డిప్యూటీ తహసిల్దార్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, కేడిసిసిబి డైరెక్టర్ మాజీ మల్లికార్జున్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ కొడిమ్యాల ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు నాగభూషణ్ రెడ్డి, ముమ్మడి స్వామి, కంచర్ల రవి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

